జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 138 | హైదరాబాద్, మార్చి 07 ఆదివారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

# అదే జరిగితే వందేళ్లు వెనక్కి:హరీశ్‌రావు



హైదరాబాద్,మార్చి 06, ప్రజాపాలన ప్రతినిధి: ఎన్నికలు, ఓట్లు ఎప్పుడూ వస్తుంటాయి. ప్రజాస్వామ్యంలో ఎందుకు ఓటు వేస్తున్నామో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. డా.బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్ల మనందరం ఇవాళ ఇక్కడ ఉన్నాం. కానీ ఈరోజు అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని సవరించే కుట్ర జరుగుతోంది. రాజ్యాంగం కల్పించిన హక్కులు కాలరాసే ప్రయత్నం జరుగుతుంది. అదే జరిగితే వందేళ్లు వెనక్కి పోతామని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. నగరంలోని హోటల్ టూరిజం ప్లాజాలో మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల టీఆర్ఎస్ అభ్యర్థి ఎస్.వాణి దేవికి మద్దతుగా పట్టభద్రుల గెట్ టు గెదర్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మంత్రి హరీష్ రావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్ మాట్లాడుతూ..

ప్రభుత్వ సంస్థలు తొలగించేందుకే ఓ మంత్రిత్వశాఖ..

బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలలను ప్రైవేటు పరం చేస్తుంది. ప్రభుత్వరంగ సంస్థలు తొలగించేందుకు ఏకంగా ఓ మంత్రిత్వశాఖనే పెట్టారు. ప్రభుత్వరంగ సంస్థల ఏర్పాటుకు మంత్రిత్వశాఖ అవసరం కానీ వాటిని తొలగించే శాఖ ఏర్పాటు బీజేపీ ఘనతే. ప్రభుత్వ సంస్థలు ప్రైవేటు పరం అయితే మన హక్కులు, రిజర్వేషన్లు ఉండవు. ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరుగుతుంది. ఇది అందరూ ఆలోచించాలి. వారసత్వ సంపదగా ఎన్నో కంపెనీలు ఉన్నాయి. కానీ వాటిని బీజేపీ ప్రభుత్వం అమ్మేస్తోంది. మిగతా 3లో..



# భవిష్యత్ భారతంలో ఉండేది ఒకే కులం..
# అదే 'సమతా కులం':డా.కటికల శివ భాగ్యారావు

- రాష్ట్రస్థాయి, జోనల్ మరియు మండల్ కమిటీల ఏర్పాటు
- బహుజనులకు రాజ్యాధికారం దక్కేవరకు పోరాటం ఆగదు
- బాగ్ లింగంపల్లిలో రాష్ట్రస్థాయి, జోనల్ మరియు మండల ప్రతినిధుల సమావేశం నిర్వహించిన పూలే అంబేద్కర్ రాజ్యాధికారసమితి





హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి) :భారత దేశంలో భవిష్యత్తులో ఒకే ఒక కులం ఉండబోతుందని,కులాంతర వివాహాలు చేసుకున్న వారి తర్వాతి తరాన్ని సమతా కులంగా పరిగణించాలని ఇండియాలో భవిష్యత్తులో ఈ సమతాకులం ఒక్కటే ఉండబోతుందని జోస్యం చెప్పారు పూలే అంబేద్కర్ రాజ్యాధికారసమితి జాతీయ కన్వీనర్,స్నేహా సంస్థల చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు. బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పూలే అంబేద్కర్ రాజ్యాధికారసమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ ఛానల్ ఎండి డాక్టర్ జెబిరాజు అధ్యక్షత న జరిగిన జోనల్, రాష్ట్ర స్థాయి ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం మొత్తం 6 జోన్లుగా విభజిస్తున్నట్లు తెలిపారు. స్టేట్ కమిటీ, జోనల్ కమిటీ, మండల్ కమిటీలుగా విభజించి బహుజన ఉద్యమ నిర్మాణం గ్రామ స్థాయిలో బలోపేతంగా ఉండేలా బహుజనాభివృద్ధి లక్ష్యంగా ఉద్యమాన్ని నిర్మిస్తున్నామన్నారు.ఇందుకోసం ఇప్పటికే మొదలైన గ్రామస్థాయి సభ్యత్వ నమోదును ముమ్మరం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కుల బలం గొప్పదా లేక ధనబలం గొప్పదా అన్న అంశంపై పలువురు బహుజన ప్రతినిధులు ప్రసంగించారు. కులబలమే గొప్పదని ముక్తకంఠంతో బహుజన నాయకులందరూ తీర్మానించడం విశేషం. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ కోఆర్డినేషన్ ఆరేపల్లి రాజేందర్, డిప్యూటీ జనరల్ మేనేజర్ రిటైర్డ్ మాస్టర్ కి డైరెక్టర్ నేరెళ్ల కోటేశ్వరరావు లోక్ జనశక్తి పార్టీ తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాస్టర్ కి డైరెక్టర్ ఇనుగాల భీమారావు తెలంగాణ మాక్ మిగతా 3లో..



## కేసీఆర్ తోక ముడిచారు: బండి సంజయ్

నాగర్‌కర్నూల్,(ప్రజాపాలన ప్రతినిధి) : సీఎం కేసీఆర్ కుటుంబం డ్రామా కంపెనీ మొదలుపెట్టిందని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో బండి సంజయ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఓటు వేయకపోతే మంత్రులతో బెదిరిస్తారా? అని బండి సంజయ్ ప్రశ్నించారు. చెరువులు, ఆలయ భూములను టీఆర్ఎస్ నేతలు కబ్జా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో పోటీ చేసే అర్హత టీఆర్ఎస్‌కు లేదని చెప్పారు. శ్వేతపత్రం విడుదల చేయాలని.. సీఎం కేసీఆర్‌కు సవాల్ విసిరితే తోకముడిచారని బండి సంజయ్ ఎద్దేవా చేశారు.

# బ్రాహ్మణులకు, పీవీ కుటుంబంతో విడదీయలేని అనుబంధం ఉంది:ఎర్రబెల్లి

మహబూబాబాద్,(ప్రజాపాలన ప్రతినిధి) : బ్రాహ్మణులకు, పీవీ నరసింహా రావు కుటుంబంతో విడదీయలేని అనుబంధం ఉంది. సీఎం కెసిఆర్ బ్రాహ్మణులని బాగా గౌరవిస్తారని పంచాయితీరాజ్, గ్రామీణాభివద్ధిశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర రావు అన్నారు. అందుకే మీ కోసం చరిత్రలో మిగిలేంతగా ఎంతో చేస్తున్నారని తెలిపారు. వరంగల్, ఖమ్మం, నల్లగొండ - హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల టీఆరెఎస్ అభ్యర్థులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, సురభి వాణీ దేవి లకు



మహబూబాబాద్ జిల్లా తొర్రూరు బ్రాహ్మణ సంఘం తమ సంపూర్ణ మద్దతు తెలిపింది.ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ, బ్రాహ్మణులు, వారి నాయకులు ఏనాడూ రాజకీయాలు చేయలేదు. అదే బీజేపీ దేవుళ్ళని, ప్రజల భక్తి సెంటిమెంట్ల ను రాజకీయం చేస్తున్నదని విమర్శించారు. నిజానికి వాజ్పాయి లాంటి నేతలు ఇలాంటి కార్యక్రమాలకు పూనుకోలేదు. మిగతా 3లో..

# దూషణలు చేస్తున్న వారికి మిత్తితో సహా బదులిస్తాం:కేటీఆర్



హైదరాబాద్ ,(ప్రజాపాలన ప్రతినిధి) : సీఎం కేసీఆర్‌పై కొందరు గౌరవం లేకుండా మాట్లాడుతున్నారని, దూషణలు చేస్తున్న వారికి మిత్తితో సహా బదులిస్తామని మంత్రి కేటీఆర్ హెచ్చరించారు. ప్రతికూల పరిస్థితుల్లో కేసీఆర్ టీఆర్ఎస్‌ను స్థాపించి స్వరాష్ట్రాన్ని సాధించారని అన్నారు. ఉద్యమ సమయంలో కేసీఆర్‌కు మీడియా, మనీ, మజిల్ పవర్ లేదని.. కొందరు నిరాశ కల్పించినా కుంగిపోకుండా తెలంగాణ సాధనలో విజయం సాధించారని పేర్కొన్నారు. శనివారం తెలంగాణ భవన్‌లో టీఆర్ఎస్ విద్యార్థి విభాగం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశానికి మంత్రి కేటీఆర్ హాజరై మాట్లాడారు.ఉద్యమ పార్టీగా టీఆర్ఎస్‌ది సీఎంలను ఉరికించిన చరిత్ర అని తమ మౌనాన్ని బలహీనంగా భావించొద్దన్నారు. గోడకు వేలాడదీసే తుపాకీ సైతం మౌనంగానే ఉంటుంది.. సమయం వచ్చినప్పుడు దాని విలువ తెలుస్తుందని మిగతా 3లో..






# విద్యా వ్యవస్థను కుప్ప కూల్చిన ఘనత సిఎం కేసిఆర్ కే దక్కుతుంది

### మాజీ ఎమ్మెల్సీ బిజెపి విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు మోహన్ రెడ్డి



వికారాబాద్ జిల్లా మార్చ్ 06 ( ప్రజాపాలన ప్రతినిధి ) : విద్యా వ్యవస్థను కుప్ప కూల్చిన ఘనత సిఎం కేసిఆర్ కు దక్కుతుందని మాజీ ఎమ్మెల్సీ బిజెపి విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు బి.మోహన్ రెడ్డి విమర్శించారు. శనివారం మున్సిపల్ పరిధిలోని నాగేష్ గుప్త గార్డెన్ లో విశ్రాంత ఎంఈఒ గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతన విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగులను రెండు విభాగాలుగా విభజించడం దుర్మార్గమైన చర్య అన్నారు. 14 మంది ముఖ్య మంత్రులలో కేసిఆర్ లాంటి మాట తప్పిన ముఖ్య మంత్రిని ఇంత వరకు చూడలేదని దెప్పి పొడిచారు. పెరిగే ధరలకు అనుగుణంగా పిఆర్సిని పెంచాలని సూచించారు. పి ఆర్సి పెంచమనడం మా ఉద్యోగుల హక్కు అని గుర్తు చేశారు. 7.5 శాతం ఫిట్ మెంట్ ఇచ్చి చేయి దులుపుకోవడం సమంజసం కాదని పేర్కొన్నారు. ఉపాధ్యాయ ఉద్యోగులను రాష్ట్ర ముఖ్య మంత్రి కూరలో కరవేపాకులా తీసిపారేయడం ఉద్యోగులను అవమాన పరచడమేనని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒక లక్షా 91 వేల 300 పై చిలుకు ఉద్యోగ ఖాళీలు ఉన్నా ఇప్పటి వరకు ఒక్క నోటిఫికేషన్ వేయులేదని ఆరోపించారు. టిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే బిజెపి బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థి రాంచంద్రారావునే గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. 1200 ప్రధానోపాధ్యాయిల పోస్టులు ఖాళీగా పట్టించుకున్న పాపాన పోలేదని తెలిపారు. 596 మండలాల్లో 6 గురు ఎంఈఒలు మాత్రమే రెగ్యులర్ ఉద్యోగం చేస్తున్నారని అన్నారు. నిరుద్యోగ 3116 రూపాయలు ఇస్తానని చెప్పి మాట తప్పిన సిఎం కేసిఆర్ అభ్యర్థికి ఓటు ఎందుకు వేయాలని ప్రశ్నించారు. నీళ్ళు, నిధులు, నియామకాలు, స్కాలర్‌షిప్ లు మాట ఊసే లేదన్నారు. కరోన చికిత్సకు హెల్త్ స్కీం కింద లక్ష రూపాయలు ఇవ్వడం అవివేకమని విమర్శించారు. 70 ఏళ్ళు వస్తే 15 శాతం క్వాంటమ్ పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత 6 సంవత్సరాల నుండి కమీషన్లు వచ్చే శాఖల నుండే పనులు కొనసాగుస్తున్నారని విమర్శించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని గెలిపించి సిఎం కేసిఆర్ కు తగిన బద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని విశ్వాసం వ్యక్తం చేశారు. 43 శాతం ఫిట్ మెంట్ నుండి 63 శాతం వరకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మిగులు బడ్జెట్ తో ఉన్న తెలంగాణ రాష్ట్రం నేడు అప్పుల ఊబిలో కూరుకుపోయే విధంగా చేసిన ఘనత కేసిఆర్ సొంతమని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో కో చైర్మన్ వెంకట్ రెడ్డి, కన్వీనర్ పిరంగి నరసింహారెడ్డి, కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, రాంరెడ్డి, ఎ.వెంకటరెడ్డి, అంజిలయ్య, నాగభూషణం, రాజలింగం తదితరులు పాల్గొన్నారు.



## రైతువేదిక ప్రారంభించి పలుఅభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న సంక్షేమ శాఖ మంత్రి

గొల్లపల్లి ,మార్చి06(ప్రజాపాలనప్రతినిది):శనివారం రోజున న ఉదయం 11 గంటలకు సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, జిల్లా కలెక్టర్ రవి,చందోలి గ్రామంలో రైతు వేదిక ప్రారంభోత్సవం మరియు జంగల్ నాల, ఓర్రె బ్రిడ్జి, మరియు స్కూల్ కాంపౌండ్ వాల్, శంకుస్థాపనలు చేసి మాట్లాడుతు క్లస్టర్ రైతులు, రైతువేదిక లు ప్రజా ప్రయోజనార్థం సమర్థవంతంగా వియోగం చేసుకుని అభివృద్ధి కి ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఎంపీపీ నక్కాశంకర్, జడ్పీటీసీ జలందర్, ప్యాక్స్ చెర్మన్లు రాజా సుమన్ రావు, జీ వి మాధవరావు, సర్పంచ్ రవీందర్,ఉపసర్పంచ్ రమేష్, ఎంపీటీసీ అశోక్,ఆర్ఎస్సెస్ అధ్యక్షుడు కిష్టారెడ్డి, సబ్యులు కట్ట శ్రీనివాస్, అశోకరావు,? సంభందించినశాఖ ల అధికారులు,ఎంపీడీఓ జనార్ధన్,ఎస్ ఈ రెహమాన్, ఏ ఈ ప్రభాకర్ రావు,ఎం ఏవో కరుణ, ఏ ఈ ఓ శ్రీహరి,జీపీ కార్యదర్శి మణికంత, కారొబార్ లక్ష్మణ్,సిబ్బంది,తెరాస పార్టీ ముఖ్య నాయకులు, ,గ్రామప్రజలు,రైతులు,మహిళలు, యూత్,తదితరులు పాల్గొన్నారు.

## మమత ఆధ్వర్యంలో ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు




మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి5 :అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో శుక్రవారం మంచిర్యాల మహిళ తరంగిణి ( మమత ) ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు,ఈ సందర్భంగా వైద్య సేవలందిస్తున్న డాక్టర్ గోలి శృతి, ఆర్ ఎస్ ఎస్ జిల్లా కార్యదర్శి శ్రీలక్ష్మి లను సన్మానించారు, అనంతరం సభ్యులు మాట్లాడుతూ సాధన చేస్తే ఏదైనా సాధించవచ్చునని, అన్నీ రంగాల్లో పురుషులతో సమానంగా మహిళలు రాణించాలని జూమ్ యాప్ ద్వారా మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మమత అధ్యక్షురాలు గంప వాణి ప్రియ ప్రధాన కార్యదర్శి కోమరి చంద్రకళ ట్రెజరర్ సత్యవతి ఉపాధ్యక్షురాలు ఎం వీణ వాణి కె పావని గోనె ఇంద్ర దేవి గోనె భాగ్య లక్ష్మి చిదానంద కుమారి జోష్నా చంద్ర దత్ నాగమణి శ్రుతి శ్రీదేవి గౌడ్ పద్మ జ్యోతి మంజుల తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

మధిర మార్చి 06 ప్రజా పాలన ప్రతినిధివిద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మధిర జడ్జ్ ధీరజ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని ఖాజీపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల లీగల్ సేవా సర్వీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక శిబిరంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్ఐ ఉదయ్ కుమార్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ న్యాయవాదులు నంబూరు జనార్దన్ రావు, కోట జ్ఞానేశ్, సతీష్, వెంకట్ రావు పాల్గొన్నారు.



# మీర్ పేట్ అధ్యక్షుల ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎన్నికల్లో విస్తృత ప్రచారం





బాలాపూర్ : ప్రజాపాలన ప్రతినిధి :తెలంగాణ కోసం పోరాడింది విద్యార్థి, ఉద్యోగ సంఘాలే- అందెల అన్నారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో శనివారం నాడు బిజెపి అధ్యక్షులు పెండ్యాల నర్సింహ్మా ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల, పోలీస్ స్టేషన్ లోపట్టభద్రుల ఓట్ల కోసం మీర్ పేట కార్పొరేషన్ లో విస్తృతంగా బీజేపీ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి అందెల శ్రీ రాములు యాదవ్ పాల్గొని అనంతరం పట్టభద్రుల ఓటర్లతో మాట్లాడుతూ.....ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాలను సీఎం కేసీఆర్ నిర్లక్ష్య భావంతో చూస్తున్నారని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, అందెల అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, పోలీస్ స్టేషన్ సహా పలుచోట్ల ప్రత్యేకంగా విరామసయమంలో ఉపాధ్యాయులను కలిసి ఎన్.రామచందర్ రావుకు తొలి ప్రాధాన్య ఓటు వేయాలని అభ్యర్థించారు. దుబ్బాక దెబ్బతో ఇంటిపన్నులను సగానికి తగ్గించిన సీఎం కేసీఆర్.. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కమల వికాసంతో ఎల్ఆర్ఎస్ రద్దు చేశారని గుర్తుచేశారు. ఉద్యోగులకు పీఆర్సీ రావాలంటే ఎమ్మెల్సీ రాంచందర్ రావును గెలిపించాలని కోరారు అందెల. ప్రభుత్వ బడుల్లో సరైన సిబ్బంది, టీచింగ్ స్టాఫ్ లేక ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నా... స్థానిక విద్యాశాఖమంత్రి సబితాఇంద్రారెడ్డి పట్టించుకోవటం లేదని ఆరోపించారు. కనీసం విద్యావాలంటీర్లను సైతం నియమించలేదన్నారు. పట్టభద్రుల ఓట్లతోనే టీఆర్ఎస్ నేతలకు, సీఎం కేసీఆర్, కేటీఆర్ కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట కార్పొరేటర్లు కీసర గోవర్ధన్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, కృష్ణారెడ్డి, బాలకృష్ణ, బీమ్ రాజ్, చవ్వ శ్రవణ్, పద్మ నర్సింహా యాదవ్, కరుణానిధి, జీఎస్ గాజుల మధు, ఓబీసీ మోర్చా రాష్ట్ర కన్వీనర్ రాజశేఖర్, గడ్డం జగన్, తిరుపతిరెడ్డి, రమేశ్ ముదిరాజ్, బీజేవైఎం అధ్యక్షుడు ముఖేశ్ యాదవ్, ఎస్.ప్రభాకర్, యాదగిరి యాదవ్, బెల్లంకొండ నాగరాజు,ఈ. స్వామి కుమార్, విక్కీ, సాగర్, ప్రవీణ్, నవీన్, ఎం.గోలిదినేశ్, గోపినాథ్, రాజు, ధర్మేంద్ర సహా బీజేపీ, బీజేవైఎం సహా స్థానిక నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# కబ్జా కోరల్లో ప్రభుత్వ భూములు

### -కాలువలు ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్ ఎఫ్ ఐ డిమాండ్




మంచిర్యాల టౌన్,మార్చి 06, ప్రజాపాలన ప్రతినిధి:కబ్జా కోరల్లో ప్రభుత్వ భూములు ఉన్నాయని ,కాలువలు ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవలని ఎస్ ఎఫ్ ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం జిల్లా కలెక్టర్ కార్యాల ఎఒకు పలు డిమాండ్ లతో కూడిన వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ,మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలో అక్రమాలకు గురవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలని కోరారు. ప్రభుత్వ కుంటలను , కాలవలువలను ఎక్కడ కనబడితే అక్కడ ఆక్రమించుకుంటూ చదును చేస్తూ అందులో ప్రైవేట్ వెంచర్లు, ఫ్లాట్లు వేస్తూ అమ్ముకుంటున్నారని పేర్కొన్నారు. ప్రధానంగా ఉత్కూర్ -గంపలపల్లి చెరువు సంబంధించి పంట పొలాలకు నీళ్లు వెళ్లేటువంటి ప్రభుత్వ కాలువను కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు వారి భూమిలో కాలువను మొత్తం ఆక్రమించుకుని వెంచర్లు, ఫ్లాట్ లు వేసుకొని ఎక్కువ డబ్బులకు అమ్ముతున్నారని అన్నారు. అంతే కాకుండా అందులో ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్మాణాలు కూడా చేపడతున్నారని పేర్కొన్నారు. రేపటి రోజున చెరువు మొత్తం నిండి పోయి ఆ నీళ్లన్నీ బయటికి వెళ్లడానికి ఆస్కారం లేకుండా పోతుందని , వర్షాల ప్రభావం వలన నీటి పెరుగుదల జరిగితే కాలువలు లేకపోతే ఈ నీళ్లు ఎక్కడికి వెళ్ళాలి...? ఎలా వెళ్లాలి...? అని అధికారులు ఆలోచించాలని అన్నారు. మరోవైపు దీనిపై స్పందించాల్సిన అవసరం ఉన్నా ఇరిగేషన్, మున్సిపాలిటీ అధికారులు ఇప్పటి వరకు కనీసం స్పందించడం కూడా లేదని అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గల్ఫ్ అసోసియేషన్ గ్రామ నూతన కమిటీ ఎన్నిక



జన్నారం మార్చ్ 6 ప్రజా పాలన :మండలంలోని బాదం పల్లి గ్రామ గల్ఫ్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పెంచల రాజు ఉపాధ్యక్షులుగా కర్ణి నర్సయ్య ప్రధాన కార్యదర్శిగా మింగని వెంకటేష్ క్యాషియర్ గా దోమకొండ గంగాధర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్షుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో గల్ఫ్ అసోసియేషన్ గ్రామ వ్యవస్థాపక అధ్యక్షులు తిరుపతి పాల్గొన్నారు

## వైకుంఠధామాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ పౌసుమి బసు



వికారాబాద్ జిల్లా మార్చ్ 06 ( ప్రజాపాలన ప్రతినిధి ) : మోమిన్ పేట మండలం, ఎంకెపల్లి, కేసారం గ్రామాలలో వైకుంఠధామాల నిర్మాణపు పనులను శనివారం జిల్లా కలెక్టర్ పౌసుమి బసు ఆకస్మికంగా తనఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైకుంఠధామాల నిర్మాణపు పనులను అవసరం మేరకు ఎక్కువ మంది కూలీలను పెట్టి పనులను వేగవంతం చేసి గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ఎన్కేపల్లి గ్రామంలోని హరితహారం నర్సరీని పరిశీలించారు. మొక్కలకు ఎండ పూట నీరు పెట్టరాదన్నారు. ఉదయం, సాయంత్రం సమయంలో మాత్రమే నీరు పెట్టాలని సూచించారు. ప్లాస్టిక్ బ్యాగులలో విత్తిన మొక్కలు అన్ని మొలకెత్తేలా చూడాలన్నారు. జూన్ రెండవ వారం వరకు అవసరమైన అన్ని మొక్కలను సిద్ధం చేయాలని ఆదేశించారు. నర్సరీ ప్రక్కనే గల రైతుకు చెందిన వ్యవసాయ పొలంలో పండించిన ఉల్లి తోటను పరిశీలించి పంట వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతగిరి రైతు ఉత్పత్తిదారుల కంపెనీలో సభ్యులుగా చేరి తమ పంటలను కంపెనీకి అమ్ముకొంటే మంచి ధర లభిస్తుందని తెలిపారు. కంపెనీకి వచ్చిన లాభాల నుండి కూడా రైతులకు వాటా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మోమిన్పేట యం. పి. డి. ఓ. శైలజా రెడ్డి, పంచాయతీ రాజ్ ఏ. ఇ. ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో అండ్ వీడియో నూతన కమిటీ నియామకం



బాలాపూర్ :(ప్రతినిధి) ప్రజా పాలన ప్రతినిధి :బాలాపూర్ మండలం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో మీర్ పేట గ్రామంలో ఉన్న ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ దేవా, రమేష్ ల ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. కమిటీకి నూతనంగా ఎన్నుకున్న అధ్యక్షులు జూజుల రవీందర్ గౌడ్,( ఫోకస్ స్టూడియో) ప్రధాన కార్యదర్శి సాయి, జనరల్ సెక్రెటరీ మోహన్ రెడ్డి, ఫోటో స్టూడియోస్ సభ్యులు, నూతన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం మధిరలో సుందరకాండ ప్రవచన సప్తాహ మహాయజ్ఞం భాగంగా హనుమాన్ చాలిస్



మధిర మార్చి 06 ప్రజా పాలన ప్రతినిధి శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం మధిర .. ప ర మ హ ం స పరివ్రాజకులు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి మంగళా శాసనాములతో ది : 01-03-2021 సోమవారం నుండి ది 07-03-2021 ఆదివారం వరకు . , లోక కల్యాణాన్ని కాంక్షించే ప్రతి రోజు హనుమాన్ చాలీస్ మరియు సాయంత్రం 6 గంటల నుండి ఖమ్మం వాస్తవ్యులు శ్రీ వాచస్పతి . భగవద్గీత ప్రవచనం శిరోమణి శ్రీ కపిలవాయి అచ్యుతరామరావు గారిచే శ్రీ సుందరకాండ ప్రవచన సప్తాహ మహయజ్ఞం నిర్వహించునారు ఈ కార్యక్రమం లో భాగంగా ఈరోజు ఉదయం హనుమాన్ చాలీసా నిర్వహించినారు.రేపు సీతారామచంద్రస్వామి కల్యాణం తో సుందరకాండ ప్రవచన సప్తాహ మహయజ్ఞం ముగియనున్నది ఈ కార్యక్రము పుల్లఖాండం సత్యనారాయణ కర్లపాటి ఆదినారాయణ రామాలయం చైర్మన్ మురళి మరియు కోమటి కోమటిడి శ్రీనివాసరావు దాతల సహకారంతో నిర్వహించినారు.

## ఉద్యోగుల కోసం పోస్టల్ బ్యాలెట్ బాక్స్ ఏర్పాటు

### జిల్లా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మోతిలాల్



వికారాబాద్ జిల్లా మార్చ్ 06 ( ప్రజాపాలన ప్రతినిధి ) : ఉద్యోగుల కొరకు పోస్టల్ బ్యాలెట్ బాక్సులను ఏర్పాటు చేయనైనదని జిల్లా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మోతిలాల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ నెల 14 న జరుగనున్న పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల కోసం పోస్టల్ బ్యాలట్ ద్వారా ఓటు వేయవచ్చుని పేర్కొన్నారు. ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు ఇట్టి అవకాశాన్ని ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు వినియోగించుకోవాలని సూచించారు.







## భవిష్యత్ భారతంలో ఉండేది ఒకే కులం..

# అదే 'సమతా కులం':డా.కటికల శివ భాగ్యారావు

(మొదటి పేజీ తరువాయి)

అసెంబ్లీ లో రిప్రజెంటేటివ్ సీఎంగా వ్యవహరించిన డాక్టర్ తాటికొండ వెంకట రాజయ్య, డాక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు, డాక్టర్ శ్యాంసుందర్, దేవరపల్లి దేవదాసు, గోవర్ధన్ తదితర బహుజన నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.







## అంతర్జాతీయ మహిళ దినోత్సవం

మధిర మార్చి 6 ప్రజా పాలన ప్రతినిధి: మధిర మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల నందు అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా మధిర మండల లీగల్ సర్వీస్ వారి ఆధ్వర్యంలో లీగల్ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా పారా లీగల్ వాలంటీర్ %%. సుజాత, సీనియర్ ఉపాధ్యాయుని %ూ%. కృష్ణ రాణి మాట్లాడుతూ మైనర్ బాలికల హక్కులు చట్ట పరిధిలో వారికి ఉన్న రక్షణ బాల్యవివాహాల నిర్మూలన బాలికల ట్రాపింగ్ నిర్భయ చట్టం వంటి అంశాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీనియర్ ఉపాధ్యాయుని పి కృష్ణ రాణి నీ సన్మానించారు ఈ కార్యక్రమంలో లో పాఠశాలలో ఉపాధ్యాయులు ఎన్. ప్రసన్న ఎస్ శైలజ కె రాజ్యలక్ష్మి %చీ%.కృష్ణప్రియ సామ్రాజ్య లక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

## సంహిత్ డిజిటల్ మరియు పోస్ట్ ప్రొడక్షన్ థియేటర్ను ప్రారంభించిన మద్దెల శివ కుమార్ మరియు గొల్లపల్లి దయానంద్ రావు



భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 06, ప్రజాపాలన ప్రతినిధి:ప్రముఖ కళాకారుడు రచయిత దర్శకుడు మరియు సౌండ్ ఇంజనీర్ అయిన బండి శుభాకర్ నేతృత్వంలో కొత్తగూడెం లోని బూడిద లిగడ్డలో ప్రభుత్వ ఉన్నత లిపాఠశాల సమీపంలో అత్యాధునిక పరికరాలతో మరియు సాంకేతిక పరిజ్ఞానంతో నూతనంగా రూపొందించిన సంహిత్ డిజిటల్ మరియు పోస్ట్ ప్రొడక్షన్ థియేటర్ ను అభ్యుదయ కళ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు సినీ గీత రచయిత గాయకుడు సమాజ సేవకులు మద్దెల శివ కుమార్ మరియు జాతీయ ట్రేడ్ యూనియన్ నాయకులు సామాజిక సేవకులు గొల్లపల్లి దయానంద రావులు 06 03 2021 నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోస్ట్ ప్రొడక్షన్ పనులకు సంబంధించిన అన్ని పరికరాలతో ను హంగులతో నూ ఏర్పాటు చేయబడిన ఈ డిజిటల్ థియేటర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ రంగానికి సంబంధించిన అన్ని సేవలను హృదయ పూర్వకంగా సేవా దృక్పథంతో నుఈ థియేటర్ అందిస్తుందని శుభాకర్ మంచి కళాకారుడు అని అంతేగాక సౌండ్ ఇంజనీరింగ్ లో ఎంతో అనుభవం గల వాడని దక్షత గల అతని నేతృత్వంలో ఈ డిజిటల్ థియేటర్ దిన దిన ప్రవర్ధమాన మై మన జిల్లా వాసులకు సేవలు అందించాలని మన జిల్లాకే తలమానికంగా గర్వకారణంగా నిలవాలని శుభ ఆశీస్సులు అందజేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మద్దెల శివ కుమార్ గొల్లపల్లి దయానంద రావు బండి శుభాకర్ లతోపాటు అభ్యుదయ కళా సేవ సమితి నాయకులు ప్రముఖ కళాకారులు సింగర్ ఆఫ్ సింగరేణి అపర బాలు అల్లి శంకర్ ప్రముఖ సంగీత దర్శకులు మారపాక కృష్ణ స్వామి సినీ నటులు టి ధనరాజ్ నాగరాజు రాజేష్ పాల్గొన్నారు.

మద్దెల శివ కుమార్ ఎం ఏ బిఈడి

## దూషణలు చేస్తున్న వారికి మిత్తితో సహా బదులిస్తాం:కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిపక్షాలకు చురకలంటించారు. కేసీఆర్ మౌనాన్ని ఎవరూ తక్కువ అంచనా వేయొద్దని ఆయన మాట్లాడితే ఎలా ఉంటుందో యావత్ తెలంగాణకు తెలుసన్నారు. ఏప్రిల్ 27 నాటికి టీఆర్ఎస్ ఆవిర్భవించి 2 దశాబ్దాలని ఆయన గుర్తుచేశారు. ఉద్యమ పార్టీగా టీఆర్ఎస్ ప్రజల గుండెల్లో నిలిచిందని పేర్కొన్నారు. 'వాట్సప్ వర్సిటీలో బీజేపీ నాయకులు అబద్దాలు నేర్చుకుంటున్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా అబద్ధాలు వ్యాప్తి చేస్తున్నారు. విద్యారంగానికి కేంద్రంలోని బీజేపీ చేసింది గుండు సున్నా. రాష్ట్రానికి రావాల్సిన సంస్థలను కూడా ఇవ్వట్లేదు. తెలంగాణకు నవోదయ విద్యాలయాలు కూడా దక్కలేదు. కొత్త వైద్య కళాశాలల్లోనూ తెలంగాణకు మొండిచెయ్యి చూపారు. తెలంగాణ పట్ల వివక్ష చూపిన బీజేపీకి ఓటేందుకు వేయాలి. విశాఖలో ఉక్కు పరిశ్రమను మూసేస్తున్న వారు బయ్యారంలో పరిశ్రమ కడతర? ఒకడు ఎగిరెగిరి ఏమైపోయాడో తెలుసు. అందరి చిట్టాలు మా దగ్గర ఉన్నాయి. సమయం వచ్చినప్పుడు తడాఖా చూపుతాం. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు ఓటు ద్వారా బీజేపీకి సమాధానం చెప్పాలి' అని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

## అదే జరిగితే వందేళ్లు వెనక్కి:హరీశ్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

ఈ జీవో తెచ్చిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం..

అంబేద్కర్ స్ఫూర్తిని దెబ్బతిస్తున్నారు. రిజర్వేషన్లు ఎత్తేసే కుట్ర జరుగుతున్నది. మీరంతా ఒక్కసారి ఆలోచించాలి. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో నీటిపారుదలశాఖలో జీవో నంబర్ 59 తెచ్చాం. అన్ని వర్కింగ్ ఏజెన్సీలో జనాభా ప్రాతిపదికన వర్క్ లు కేటాయించాలని తెచ్చాం. ఈ జీవో తెచ్చిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం. సింగరేణిలో అమలు జరగడంలేదు అని పిర్యాదు వస్తే ఎస్సీ, ఎస్టీ కమిషన్ వెళ్లి 21 శాతం వర్క్ ఇచ్చేలా అమలు చేసిన ఘనత మన తెలంగాణ రాష్ట్రానిదన్నారు.

విద్యకు అంత్యంత ప్రాధాన్యం..

స్వయం ఉపాధి పథకాలు ఎన్నో తెచ్చాము. డిక్కిని బలోపేతము చేశాం. ప్రభుత్వం నుండి ఇన్‌పుట్ సబ్సిడీ, పవర్ సబ్సిడీ ఇచ్చాం. అంబేద్కర్ విగ్రహం 125 అడుగులు. 146 కొట్లతో హైదరాబాద్ నడిబొడ్డున ఏర్పాటు చేసుకుంటున్నాం. యుద్ధ ప్రాతిపదికన పనులు జరుగుతున్నాయి. ఎస్సీ, ఎస్టీ ఆత్మగౌరవ భవనాలు, దళిత స్టడీ సర్కిల్, బుద్ధవనం త్వరలోనే ప్రారంభించుకుంటాం. ఎస్సీ, ఎస్టీ అమ్మాయిలు చదువుకోవాలంటే చాలా ఇబ్బంది ఉండే టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక 30 ఎస్టీ మహిళా రెసిడెన్షియల్ ,14 ఎస్సీ డిగ్రీ రెసిడెన్షియల్ కాలేజీలు ఏర్పాటు చేశాం. 268 గురుకులాలు ఏర్పాటు చేశాం. గతంలో 10వ తరగతి వరకు ఉండే దాన్నీ ఇంటర్ వరకు అప్‌గ్రేడ్ చేశాం. ఎస్సీ రెసిడెన్షియల్ స్కూల్స్ లో లక్షా 46 వేల మంది విద్యార్థులు చదువుతున్నారు.. ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యకు అంత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ లకు విదేశాల్లో చదుకునేందుకు ఓవర్సీస్ పథకం తెచ్చి రూ. 20 లక్షలు అందిస్తున్నాం. దేశంలో ఇలాంటి పథకం ఎక్కడా లేదు.

93 మందిలో ఒకే ఒక్క మహిళ..

కేంద్ర ప్రభుత్వం విధానాలపై అంతా ఆలోచించాలన్నారు. అంబేద్కర్ చెప్పినట్టు సమీకరించు, బోధించు, పోరాడు అన్న సిద్ధాంతం మేరకు పనిచేయాలన్నారు. బీజేపీ రెచ్చగొట్టే ప్రకటనలకు మోసపోవద్దన్నారు. మాయమాటలు నమ్మొద్దు. గాయి గత్తర చేసే ప్రయత్నం చేస్తారు. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు తెచ్చిన ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వం. తెలంగాణలో మార్కెట్ కమిటీల్లో మహిళలు చైర్మన్లు అయ్యారు. ఎమ్మెల్సీ అభ్యర్థి వాణి దేవి నిగర్వి. లక్ష మంది గ్రాడ్యుయేట్ లను తయారు చేశారు. పోటీలో ఉన్న 93 మందిలో ఒకే ఒక్క మహిళ. మహిళలందరూ వాణి దేవికి ఓటేసి చట్ట సభకు పంపించాలి. పీవీ మన రీవి. వాణి మన తెలంగాణ బాణి అని అందరూ వాణీదేవికి ఓటు వేసి గెలిపించాల్సిందిగా మంత్రి హరీశ్‌రావు కోరారు.

## బ్రాహ్మణులకు, పీవీ కుటుంబంతో విడదీయలేని అనుబంధం ఉంది:ఎర్రబెల్లి

(మొదటి పేజీ తరువాయి)

మోడీ ప్రభుత్వం, బీజేపీ తెలంగాణ పట్ల వివక్షతో వ్యవహరిస్తున్నది. బిజెపి తెలంగాణ ను కరోనా, వరదల సమయంలోనూ మనల్ని ఆదుకోలేదు. మతాన్ని వాడుకోవడం, లబ్ధి పొందడం బీజేపీ లక్ష్యమని అన్నారు. సీఎం కెసిఆర్ కు ఉండే ఆర్తి, మోడీ కి, బీజేపీ కి ఉంటుందా? అదే సీఎం కేసీఆర్ చరిత్ర లో బ్రాహ్మణులకు ఎవరూ చేయనంత గా చేస్తున్నారు. నేను కూడా మీకు అండగా ఉంటాను. మీరు మాత్రమే కాదు, రాష్ట్ర వ్యాప్తంగా బ్రాహ్మణులను ఏకం చేయండి. టీఆరెఎస్ కు మద్దతుగా నిలపండని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో ఎమ్మెల్సీ పురాణం సతీశ్ మాట్లాడుతూ, సీఎం కెసిఆర్ బ్రాహ్మణ పక్షపాతి. ఓట్లు, సీట్లకు అతీతంగా మనకు సేవ చేస్తున్న మహానుభావుడని అన్నారు. ఈ పట్టభద్రుల ఎన్నికల్లో టీఆరెఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించడం ద్వారా కేసిఆర్ రుణం తీర్చుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బ్రాహ్మణ సేవా సమితి, రాష్ట్ర అర్చక సమాఖ్య లు ఈ ఎన్నికల్లో టీఆరెఎస్ కు తమ సంపూర్ణ మద్దతు తెలిపాయి. ఆ సమితి, సమాఖ్య ల నేతలు, స్థానిక నేతలు గంగు ఉపేంద్ర శర్మ, కాకిరాల హరిప్రసాద్, రామచంద్రయ్య శర్మ, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపాలన

సంపాదకీయం

ఆదివారం 07, మార్చి 2021

# పతన ఆర్థికమూ పాక్షిక స్వేచ్ఛలూ

ఆర్థికవ్యవస్థ క్షీణిస్తోంది. పౌరస్వేచ్ఛలు సన్నగిల్లుతున్నాయి. ఈ వైపరీత్యాలు దేశ శ్రేయస్సుకు దోహదం చేయవు. ముంచుకొస్తున్న ముప్పును నివారించేందుకు రాజ్యాంగ విహితులు అందరూ పూనుకోవాలి. పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ రైతులు ప్రతిఘటనా మార్గాన్ని ఎంచుకున్నారు. అసోం, పశ్చిమబెంగాల్, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు ఓటర్ల ముందు మరో మార్గం ఉంది. భారత ఆర్థికవ్యవస్థ పునరుజ్జీవ పథంలో ఉందా లేదా అనేది ఒక చర్చనీయాంశం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో ఆర్థికవ్యవస్థ 0.4 శాతం పెరుగుదల సాధించిందన్న ఎన్ఎస్ఓ అంచనాపై ప్రభుత్వం బ్రహ్మానందపడిపోతోంది, ఘనంగా చెప్పుకుంటోంది. గణాంక తప్పిదాలను పరిగణనలోకి తీసుకుంటే 0.4 శాతం పెరుగుదల అంటే అది సున్నా శాతం అయినా కావచ్చు లేదా 0.8 శాతం అయినా కావచ్చు. దేశ ఆర్థికవ్యవస్థ సత్వరమే పునరుద్ధరణ కావాలని మనం కోరుకుంటున్నాం. కనీసం వార్షిక స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) 2018%--%-19 ఆర్థిక సంవత్సరంలో వలే రూ.140.03 లక్షల కోట్ల స్థాయిని లేదా 2019-%--%20 వలే రూ.145.09 లక్షల కోట్ల స్థాయిని అందుకోవడం శుభస్కరమవుతుంది. ఆ రెండు ఆర్థిక సంవత్సరాలలోనూ వృద్ధిరేట్లు తగ్గిపోయినప్పటికీ మన ఆర్థిక వ్యవస్థ వరుసగా 6.1 శాతం, 4.0 శాతం పెరుగుదలను సాధించింది. ఆ మరుసటి సంవత్సరం అంటే 2020%--%-21లో కరోనా మహమ్మారి దేశాన్ని అన్ని విధాలా కుదిపివేసింది. అసలే అసమర్థ నిర్వహణతో కుదేలైపోయిన ఆర్థికవ్యవస్థ మహమ్మారి దెబ్బకు పూర్తిగా మాంద్యంలోకి జారిపోయింది. గత నాలుగు దశాబ్దాలలో ఇలా ఆర్థికవ్యవస్థ మాంద్యం కోరల్లో చిక్కుకోవడం ఇదే మొదటిసారి. ఎన్ఎస్ఓ అంచనా ప్రకారం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (నిలకడ గల ధరలలో) రూ.134.09 లక్షల కోట్ల జీడీపీతో ముగియనున్నది. 2019%--%-20లో కంటే 2020-%--%21లో ఆర్థికవ్యవస్థలో వృద్ధి -8.0 శాతం తక్కువగా ఉంది. నిజానికి అది అంతకంటే ఘోరంగా ఉండవచ్చు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో 0.4 శాతం పెరుగుదలను సాధించినప్పటికీ, 2020%--%-21 ఆర్థిక సంవత్సరం మొత్తానికి సంబంధించిన అంచనాల ప్రాతిపదికన చూస్తే అనేక అంశాలు కలవరం కలిగిస్తున్నాయి. అవి: (1) 2020-%--%21లో ఆర్థికవ్యవస్థ పెరుగులకు ప్రధాన కారణం వ్యవసాయరంగం నమోదు చేసిన 3.9 శాతం వృద్ధిరేటు, నిర్మాణరంగం సాధించిన 6.2 శాతం వృద్ధిరేటు. అయితే మైనింగ్, తయారీరంగం, వర్తకం, హొటల్స్, రవాణా రంగాలలో పెరుగుదల గణనీయంగా క్షీణించింది. (2) స్థూల స్థిరీకృత పెట్టుబడి కల్పన రూ.41,44,957 కోట్లు మాత్రమే. 2018-%--19, 2019---%20 ఆర్థిక సంవత్సరాలలో కంటే ఇది తక్కువగా ఉండడమే కాక జీడీపీలో కేవలం 30.9 శాతమే. (3) ఎగుమతుల విలువ రూ.25,98,162 కోట్లు కాగా దిగుమతుల విలువ రూ.27,33,144 కోట్లు. ఇవి రెండూ గత రెండు ఆర్థిక సంవత్సరాలలో కంటే తక్కువ. జీడీపీలో ఇవి 19.4 శాతం, 30.4 శాతంగా ఉన్నాయి. (4) తలసరి జీడీపీ రూ.1 లక్ష నుంచి రూ.98,928లకు తగ్గిపోయింది. బిలియనీర్లు (వీరి సంఖ్య 2020లో 40కి పెరిగింది) మినహా ప్రతి ఒక్కరూ సాపేక్షంగా పేదరికంలోకి జారిపోయారు. కోట్లాది మంది దారిద్ర్యరేఖ దిగువకు కూలిపోయారు. ఇప్పటికే ఈరేఖ దిగువున ఉన్న కుటుంబాలు మరింత కటిక పేదరికం కోరల్లో చిక్కుకోవడంతో పాటు అప్పులపాలయ్యాయి. (5) మాంద్యమూ, మహమ్మారీ ఆర్థికవ్యవస్థనే కాదు విద్య, ప్రజారోగ్య రంగాలనూ కుదేలుపరిచాయి. పేద కుటుంబాల బాలలకు పోషకాహారం కనీసస్థాయిలో కూడా లభించని విపత్కర పరిస్థితులను కల్పించాయి. ఇదీ మన ఆర్థికవ్యవస్థ పరిస్థితి. ఆశాజ్యోతులు ఎంతకూ మిణుకుమిణుకు మంటున్నాయి తప్ప అంతకుమించి ప్రకాశించడం లేదు. ప్రైవేట్ పెట్టుబడులు పత్తా లేనప్పుడు ఏ ఆర్థికవ్యవస్థ మెరుగుపడుతుంది? కనుక చిన్నపాటి పురోగతికి బ్రహ్మానంద పడిపోనవసరం లేదు. నాలుగవ త్రైమాసికంతో పాటు ఆర్థిక సంవత్సరం మొత్తానికి సంబంధించిన అంచనాలు వెలువడేంతవరకు వేచి ఉండడం మంచిది. ఆర్థికం ఇలా అఘోరిస్తున్నప్పుడు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు స్ఫూర్తిదాయకంగా ఉంటాయా? స్వేచ్ఛా సూచీలలో మనదేశం స్థానం ఇంకాస్త పడిపోయింది. ప్రపంచ పత్రికాస్వాతంత్ర్యం సూచీలో భారత్, మొత్తం 180 దేశాలలో 142వ స్థానంలో ఉంది. మానవస్వేచ్ఛా సూచీలో 162 దేశాలలో మన దేశం 111వ స్థానంలో ఉంది. ఇవి చెబుతున్న వాస్తవమేమిటి? భారత్‌లో స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు తగ్గిపోయాయనే కాదూ? 'ఫ్రీడమ్ హౌజ్' అనే అమెరికా మేధోమండలి కూడా ఇదే వాస్తవాన్ని ధ్రువీకరించింది. స్వేచ్ఛాస్వాతంత్ర్యాలలో పరిగణనలోకి తీసుకున్న 100 దేశాలలో భారత్ స్థానం 71 నుంచి 67కి పడిపోయిందని 'ఫ్రీడమ్ హౌజ్' నివేదిక పేర్కొంది. భారత్ పాక్షికంగా మాత్రమే స్వేచ్ఛాదేశమని ఆ మేధో మండలి వ్యాఖ్యానించింది. ఎక్కడెక్కడివారో అలా అన్నారు, ఇలా అన్నారని చెప్పుకోవడమెందుకు, ఇటీవలి సంవత్సరాలలో మన సామాన్య ప్రజల అనుభవాలలోకి వచ్చిన కఠోర వాస్తవాలలో తమ స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు క్రమంగా హరించుకుపోతున్నాయనేది కూడా ఒకటి కాదూ? మన మీడియా స్వేచ్ఛాయుతంగా వ్యవహరించగలుగుతోందా? ఇంచుమించు ప్రధాన స్రవంతి మీడియా సంస్థలు అన్నీ కేంద్రంలోని పాలకులకు విధేయంగా వ్యవహరిస్తున్నాయి. మరింత స్పష్టంగా చెప్పాలంటే ప్రభుత్వానికి, అధికార పక్షానికి 'హిజ్ మాస్టర్ వాయిస్' లా వ్యవహరిస్తున్నాయి. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో డేటా ప్రకారమే మహిళలు, ముస్లింలు, క్రైస్తవులు, దళితులు, ఆదివాసీలకు వ్యతిరేకంగా నేరాలు పెరిగిపోతున్నాయి. నేరస్థులు చాలా నిర్భీకంగా దుశ్చర్యలకు పాల్పడడానికి కారణమేమిటి? ఉగ్రవాదం నుంచి కరోనా వైరస్ వ్యాప్తి దాకా ప్రతి దానికీ ముస్లింలను బలిపశువులను చేయడం వాస్తవం కాదా? కేంద్రప్రభుత్వం మరింత నిరంకుశంగా వ్యవహరించడం లేదా? క్రిమినల్ చట్టాలు మరింత అణచివేతకు దోహదం చేయడం లేదా? పన్నులచట్టాలు, పన్ను వసూళ్ల పాలన చట్టబద్ధంగా వ్యవహరించే పౌరులకు సైతం దుర్భర పరిస్థితులను సృష్టించడం లేదా? పోలీసు, దర్యాప్తు సంస్థలు నిష్పాక్షికంగా వ్యవహరిస్తున్నాయా? ఆర్థిక విధానాలు కుబేరులకు సానుకూలంగా ఉంటూ ఆగుత్తాధిపత్యాలను పెంపొందించడానికే తోడ్పడుతున్నాయి. ఇవన్నీ తిరుగులేని వాస్తవాలు కాదా? ఆర్థికవ్యవస్థ క్షీణిస్తోంది. పౌరస్వేచ్ఛలు సన్నగిల్లుతున్నాయి. ఈ వైపరీత్యాలు దేశ శ్రేయస్సుకు దోహదం చేయవు. ముంచుకొస్తున్న ముప్పును నివారించేందుకు రాజ్యాంగ విహితులు అందరూ పూనుకోవాలి. పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ రైతులు ప్రతిఘటనా మార్గాన్ని ఎంచుకున్నారు. అసోం, పశ్చిమబెంగాల్, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు ఓటర్ల ముందు మరో మార్గం ఉంది.

## ఊట వేదాంతం

సూర్యుణ్ణి మూసేసి
చంద్రుణ్ణి వెలిగించగలమా?
వెలిగిస్తే జీవనం సాగుతుందా?
విశ్వంలో జీవం బతుకుతుందా?
ప్రశ్నకు పాతరేసిన పాలకులు
ప్రభుత్వ రంగాన్ని తవ్వి
ప్రయివేటుకు దోచి ఇస్తున్నారు
ఇస్తే ... పెరిగేది పేదా?
ఐశ్వర్యుల హౌదానా?
దానికీ ఓ కథ కమ్మగా అల్లి
జనం మెదళ్ళపై సమ్మగా కుమ్మేశారు
'ట్రికిల్ డౌన్ థియరీ' అని చెప్పేశారు

అంటే ... పాలకుల నజరానాగా
చౌకగా భూమి పలహారంగా పొంది
దాన్నే పదిరెట్ల విలువతో
బ్యాంకుల్లో తాకట్టు పెట్టేసి
సొంతం కష్టార్జితం అంటూ
ఘనంగా బాజాలు మోగించుకుంటూ
గంగాళం పెట్టుబడి కింద
శ్రమశక్తితో వంటకం చేస్తే
పొంగేంత సంపద పొర్లి
ఆ పొంగు మేడ గోడ దాటి
పాకల పునాదులు తాకితే
పొడిబారిన పేదోడి పేగు
తడిచి చల్లబడుతుందట
పెట్టుబడితో పుట్టి పెరిగిన పేదరికం
ఫటాఫట్మని పటాపంచలట
కెరటం లేగిస్తే పడవులు ఎగిరినట్టు
గుడిసెలు ఎగిసి
భవంతులై మెరుస్తాయట
సూర్యుణ్ణి మూసి
చంద్రుణ్ణి వెలిగించినట్టు
ప్రభుత్వ రంగాన్ని అమ్మి
ప్రయివేటుకు ఇచ్చినట్టు
నమ్మండి ... విశాఖ ఉక్కును
అమ్ముతూ ఉన్నా నమ్మండి
ఎక్కడైనా ఇలా జరిగిందా?
ఏ దేశమైనా మారిందా?
కాకి బంగారం
క్యారెట్ల కొలతలో నిగ్గు తేలిందా?
మారీచక మాయలేడి
బంగారు జింక అయ్యిందా?

...అ

# కల్లోల కాలంలో నవ శూద్ర జాగృతి




ఉత్పత్తి శ్రమ అంతా శూద్రులదేననడంలో సందేహం లేదు. దేశ సిరిసంపదలలో శూద్రులకు న్యాయబద్ధమైన వాటా ఇప్పటికీ లభించడం లేదు. భారత్ గణతంత్ర రాజ్యంగా ఆవిర్భవించిన అనంతరం తమకు రాజ్యాంగబద్ధంగా లభించిన ఓటుహక్కు తమ ఉనికిని చాటుకోవడానికి ఒక ప్రధాన ఆలంబన అనే విషయాన్ని శూద్రవర్గాలు గుర్తించాయి. ప్రపంచ ప్రజాస్వామ్య చరిత్రలో ఇదొక అపూర్వ పరిణామం. ఇది భారతదేశపు నిశ్శబ్ద విప్లవమని పాశ్చాత్య మేధావి ఒకరు సహేతుకంగానే అభివర్ణించారు. అంత్యజుల గురించిన అధునాతన దార్శనికత ఆవిష్కరణే 'ది శూద్రాస్: విజన్ ఫర్ ఎ న్యూ పాథ్'. పది రోజుల క్రితం ప్రచురితమైన ఈ పుస్తకం ఆలోచనాపరులను విశేషంగా ఆకట్టుకుంటోంది. కంచ ఐలయ్య షెపర్డ్, కార్తీక్ రాజా కరువప్పసామి సంపాదకత్వంలో, ప్రతిష్ఠాత్మక ప్రచురణ సంస్థ పెంగ్విన్ నుంచి వెలువడిన ఈ పుస్తకం శూద్ర సామాజిక శక్తుల జాగృతి గురించి ఘంటానాదం చేసింది. కొత్త వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఆసేతు హిమాచలం నిరసనలు తెలుపుతున్న రైతులు ఆ చైతన్యశీల శూద్రులే. దేశ పాలకులలో అన్నదాతల పట్ల ఆదరణ భావం లోపించడం వారిని తీవ్ర ఆగ్రహావేశాలకు లోను చేస్తోంది. మట్టి మనుషుల తిరుగుబాటును కేంద్రప్రభుత్వం చవిచూస్తోంది. ఎడిటర్స్ ఐలయ్య, కరుప్పసామి తమ పుస్తకాన్ని మహోన్నత ఫూలేలు-%--%జ్యోతీరావు, సావిత్రీ బాయికి అంకితం చేశారు. భారతదేశ చరిత్రలో ప్రథమంగా సమాజంలోని అట్టడుగు, అణగారిన వర్గాలలో విద్యావ్యాసంగాలను వికసింపచేసి, చారిత్రక అన్యాయాలపై తిరుగుబాటుకు పురిగొల్పిన శూద్ర విప్లవోద్యమానికి అంకురార్పణ చేసిన వారు ఫూలే దంపతులు. క్రీస్తుశకం మొదటి శతాబ్దికి చెందిన మనుస్మృతి కానివ్వండి, 1780లలో బ్రిటిష్ వలసపాలకులు రూపొందించిన 'ఎ కోడ్ ఆఫ్ జెంటూ లాస్' కానివ్వండి, చరిత్ర పొడుగునా శూద్రులు వివక్షకు గురయ్యారనే సత్యానికి నిండు తార్కాణాలుగా నిలిచిపోయాయి. ఏ ధర్మశాస్త్రమూ ఆ అంత్యజులకు సముచిత గౌరవమివ్వలేదు. వారిని దూషించింది, అవమానపరిచింది. పుట్టుక నుంచి చావు వరకు వారి జీవితాలను హేతువిరుద్ధ, మానవతా లుప్త ఆదేశాలతో కట్టడి చేసింది. ప్రపంచవ్యాప్తంగా వలససమాజాలలో పాలితులకు ఒకే ఒక్క శత్రువు ఉండేవాడు. వలసకారులే ఆ శత్రువులు. శతాబ్దాల పాటు విదేశీయుల పాలనలో మగ్గిన భారతదేశం జనాభాలో అత్యధికులుగా ఉన్న శూద్రులు, అతి శూద్రులు, ఆదివాసీలకు బాహ్యశత్రువు- (వలసకారులు-) లతో పాటు అంతర్గత శత్రువులు- (అగ్రవర్ణాల వారు-) కూడా ఉండేవారు. ఈ ఇరువర్గాల అభిజాత్యంలో వారు నలిగిపోయారు. బాహ్య, అంతర్గత శత్రువులు ఇరువురిపై ఫూలేలు 'సత్యశోధక్ సమాజ్' ఉద్యమం ద్వారా పోరాడారు. శూద్రులు, అతి శూద్రులకు ఆధునిక విద్యను అందించారు. జ్యోతీరావు ఫూలే రచన 'గులాంగిరీ' బాహ్యశత్రువులు కాక అంతర్గత శత్రువులు విధించిన బానిసత్వం గురించి కావడం గమనార్హం. వలసపాలకులు సైతం వివిధ జీవనరంగాలలో ఆధునికతను ప్రవేశపెట్టారు. నవీన విద్యావసతులను అభివృద్ధి పరిచారు. అయినప్పటికీ ఆ సంప్రదాయ బానిసత్వం కొనసాగింది. వలసపాలనాయంత్రాంగం సమర్థంగా పని చేసేందుకు వీలుగా తమ స్వప్రయోజనాల కోసం వలసపాలకులు అందించిన ఆధునిక విద్యతో అధికంగా లబ్ధి పొందింది అగ్రవర్ణాలవారే గానీ, శూద్ర కులాలవారు కాదు. ఈ కఠోర వాస్తవాన్ని (క్యాస్ట్: ఇట్స్ ట్వంటీయత్ సెంచరీ అవతార్' అనే పుస్తకంలోని) 'బ్యాక్‌వర్డ్ క్లాసెస్ మూవ్‌మెంట్స్ ఇన్ తమిళనాడు' అన్న తన వ్యాసంలో పి.రాధాకృష్ణన్ సవివరంగా పేర్కొన్నారు. '1901-%--%17 సంవత్సరాల మధ్య మద్రాస్ ప్రెసిడెన్సీలోని మొత్తం జనాభాలో బ్రాహ్మిన్‌లు 3 శాతం మంది మాత్రమే కానీ మొత్తం పట్టభద్రులలో వారు 63 నుంచి 66 శాతం దాకా ఉన్నారు. అదే ప్రెసిడెన్సీ జనాభాలో 86 శాతం మేరకు ఉన్న శూద్రులు, దళితులు, ఆదివాసీల వర్గాల నుంచి విద్యావంతులు అయినవారు మొత్తం పట్టభద్రులలో కేవలం 23 నుంచి 24 శాతం మేరకు మాత్రమే ఉన్నారు. ఈ కారణంగానే 'పెరియార్' ఇ వి రామస్వామినాయకర్ మద్రాస్ ప్రెసిడెన్సీలో బ్రాహ్మిన్ వ్యతిరేక ఉద్యమాన్ని ప్రారంభించారు. శూద్రులు, అతిశూద్రులకు విద్యావసతులు, ఉద్యోగావకాశాలను పెంపొందించాలని, వారికి అన్ని పౌరహక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. 1917లో జస్టిస్ పార్టీ ఏర్పాటులో ఆయన కీలకపాత్ర వహించారు. దక్షిణాది రాష్ట్రాలలో శూద్రుల హక్కుల పరిరక్షణకు ఈ పార్టీ తోడ్పడింది. డాక్టర్ అంబేడ్కర్ రూపొందించిన ఆధునిక రాజ్యాంగం అమలులోకి రావడంతో 1950 జనవరి 26న భారతదేశం ప్రజాస్వామిక గణతంత్రరాజ్యంగా ఆవిర్భవించింది. సకల భారతీయులు ఎటువంటి తరతమ బేధాలు లేకుండా భారత గణతంత్రరాజ్య పౌరులు అయ్యారు. ఏ ఆధునిక ప్రజాస్వామిక గణతంత్రరాజ్య పౌరులయినా వివిధ రకాల సంప్రదాయక, ఆధునిక వృత్తులను ఆచరించడం కద్దు. భారతదేశంలో వ్యవసాయం, పశుపాలన, హస్తకళలు మొదలైన కార్యకలాపాలలో పాల్గొనేవారు, వడ్రంగం, నేత, మట్టిపాత్రల తయారీ మొదలైన సంప్రదాయ వృత్తులను ఆచరించేవారు. అందరూ జన్మతః ఏదో ఒక నిర్దిష్ట కులం లేదా ఒక ఉప కులానికి చెందిన వారై ఉంటారు. వివిధ ఉత్పత్తి కార్యకలాపాలలో విభిన్న కులాలు వారు, సామాజిక సముదాయాలు అన్నిటినీ కలిపి భారతీయ సామాజిక సంప్రదాయంలో 'శూద్రులు'గా పరిగణన పొందుతున్నారు. విషాదమేమిటంటే ఈ ఉత్పత్తి కార్యకలాపాలలో పాల్గొనే శ్రామికులు అందరూ తమ తాతముత్తాతలు, వారి ముందటి తరాల వారు ఏ వృత్తులనయితే ఆచరించారో అదే వృత్తులను వీరూ ఆచరించడం జరుగుతోంది. కులం అనేది ఇండో-ఆర్యన్ సమాజంలో ఒక సువ్యవస్థిత సామాజిక శ్రేణి అని కొందరు వాదిస్తారు. అయితే అది ఈ 21వ శతాబ్దిలో కూడా పూర్తిగా అమలులో ఉంది. శూద్రులు, అతి శూద్రులుగా జ్యోతీరావు ఫూలే పిలిచిన సామాజికవర్గాల వారు నేటి రాజ్యాంగ వ్యవహారంలో జాట్లు, గుజ్జర్లు, యాదవ్‌లు, కుర్మీలు, మరాఠాలు మొదలైనవారు, ఇంకా ఇతర వెనుకబడిన వర్గాలు (ఓబీసీ), షెడ్యూల్డు కులాలుగా పిలవబడుతున్నారు. ఉత్పత్తి శ్రమ అంతా శూద్రులదేననడంలో సందేహం లేదు. వారి శ్రమతోనే భారతదేశం పురాతన కాలం నుంచి అష్టైశ్వర్యాలతో తులతూగుతూ ఉంది. అయితే ఆ సిరిసంపదలలో శూద్రులకు న్యాయబద్ధమైన వాటా ఇప్పటికీ లభించడం లేదు. భారత్ గణతంత్రరాజ్యంగా ఆవిర్భవించిన అనంతరం తమకు రాజ్యాంగబద్ధంగా లభించిన ఓటుహక్కు తమ ఉనికిని చాటుకోవడానికి ఒక ప్రధాన ఆలంబన అనే విషయాన్ని శూద్రవర్గాలు గుర్తించాయి. పార్లమెంటు, శాసనసభలలో తమ ఉనికిని మరింత బలోపేతం చేసుకున్నాయి. ఎన్నికలలో రాజకీయపార్టీల జయాపజయాలలో తమ కీలక ప్రాధాన్యతను శూద్రులు గుర్తించారు. ప్రపంచ ప్రజాస్వామ్య చరిత్రలో ఇదొక అపూర్వ పరిణామం. ఇది భారతదేశపు నిశ్శబ్ద విప్లవమని పాశ్చాత్య మేధావి ఒకరు సహేతుకంగానే అభివర్ణించారు. భారతీయ రైతులు బీజేపీ ప్రభుత్వంతో తీవ్రంగా ఘర్షిస్తున్న కల్లోల సందర్భంలో ఐలయ్య, కరుప్పసామి పుస్తకం వెలువడింది. కొత్త సాగుచట్టాలపై నిరసన తెలుపుతున్న రైతులలో అత్యధికులు శూద్రవర్గంలోని వివిధ ఉపకులాలకు చెందినవారే అన్న వాస్తవాన్ని ఎవరూ కాదనలేరు. వివిధ ప్రాంతాలలో వివిధ స్థానిక నామధేయాలతో ఆయా ఉపకులాలు వర్ధిల్లుతున్నాయి. శూద్రులు చరిత్ర విజేతలుగా భాసిల్లే సమయం ఆసన్నమయిందని ఈ పుస్తకం స్పష్టం చేస్తోంది.

# 12వ రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్ష

అశ్వరావుపేట, మార్చి 06, ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని వినాయకపురం గవర్నమెంట్ హాస్పిటల్ నందు ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్ష 12వ రోజుకు చేరింది. మరి కరోనా వ్యాక్సిన్ వికటించి మరణించిన అంగన్వాడీ టీచర్ పెద్ద నాగమణి కుటుంబాన్ని ఆదుకోవాలని వినతిపత్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం నందిపాడు గ్రామానికి చెందిన పెద్ద నాగమణి కుటుంబానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన రైతు వేదిక 21 1 2020 1 అందరి సమక్షంలో వారి ఆరోగ్య పరిస్థితులు ఎలా ఉన్న వారు ఆరోగ్యంగా ఉన్నారా లేక ఆనారోగ్యంగా ఉన్నారా ఆలోచించకుండా ,దేశంలో ప్రధానంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి గానీ ఎందుకు వేసుకోలేదు ముందుగా అమాయకులైన ఎస్సీ ఎస్టీ మైనార్టీ బిసి కులాలకు మరియు అనగారిన వర్గాల వ్యాఖ్యలు ఉపయోగించి వాడిని బలిపశువును చేస్తారా అని అన్నారు. నేటికి రిలే నిరాహార దీక్షలు పన్నెండు రోజుకు చేరిన నేటికి ఒక మంత్రి గాని అధికారులు గాని సంఘీభావం కానీ పరామర్శించడం కానీ ఇంతవరకూ అధికారులు గాని దీనిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు జిల్లా కమిటీ నాయకులు కోలేటి పకీరయ్య మాట్లాడుతూ ఆ కుటుంబాన్ని తక్షణమే ఆదుకోవాలని మరియు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నార్లపాటి సుబ్బారావు ,నార్లపాటి శరత్, జి అశోక్ ,వేల్పుల సుదర్శన్ ప్రసాద్ మరియు తగరం నాగేశ్వరావు కుటుంబ సభ్యులు శ్రీనివాస్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.




## బీరుపూర్ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం పాలకవర్గం ప్రమాణస్వీకారం

చైర్మన్ గా నెరేళ్ల సుమన్ గౌడ్ 12 మంది పాలకవర్గం సభ్యులు



బీరుపూర్, మార్చి 06 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ప్రాంగణంలో శనివారం రోజున జగిత్యాల డివిజన్ ఇన్స్పెక్టర్ రంగు రవికిషన్ స్థానిక ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ చేతుల మీదుగా నియామక పత్రలను అందజేశారు. అనంతరం 11:30 గం:లకు ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించారు. దేవస్థానం చైర్మన్ గా నెరేళ్ల సుమన్ గౌడ్ పాలకవర్గ సభ్యులుగా బొదాసు మహేందర్ మామిడిపల్లి ధనుంజయ్ కాసం మల్లేశం పుదూరి గంగమణి గుమ్మడి రమేష్ గోర్ల రమేష్ తిర్రి రాజేశం కందుకూరి రాజేందర్ జక్కుల చంద్రయ్య చెక్కపల్లి సత్తన్న పొన్నమల్ల ప్రభాకర్ మిట్టపల్లి నారాయణ ప్రమాణస్వీకారం చేశారు. నూతన పాలకవర్గానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి డైరెక్టర్ ముప్పాల రాంచందర్ రావు జిల్లా రైతుసమన్వయ సమితి మెంబర్ కోలుముల రమణ తెరాస మండల్ ప్రెసిడెంట్ నారపాక రమేష్ గ్రామ తెరాస అధ్యక్షుడు పుదూరి సుధాకర్ ముక్క శంకర్ ఆలయ అధికారి శ్రీనివాస్ సర్పంచుల ఫోరమ్ కన్వీనర్ మహిపాల్ రెడ్డి ఉప సర్పంచ్ హరీష్ బైరవేని ఆంజనేయులు వంగపెల్లి చంద్రశేఖర్ రావు గోనె రమణరావు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు అర్చకులు సంతోష్ లాయర్ మధు రామచార్యులు ఎస్ఐ అనీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వంగేటీ ప్రభాకర్ రెడ్డికి డి సి సి నియామక పత్రం





బాలాపూర్, మార్చి 06, ప్రజాపాలన ప్రతినిధి: కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వంగేటీ ప్రభాకర్ రెడ్డికి డి సి సి నియామక పత్రాన్ని ఉత్తర్వులు జారీ చేశారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ గా 17వ డివిజన్ కార్పొరేటర్ టీపీసీసీ కార్యదర్శి అయినటువంటి వంగేటి ప్రభాకర్ రెడ్డి ని నియమిస్తూ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి గారు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామక పత్రాన్ని శనివారం నాడు బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పారిజాత నర్సింహా రెడ్డికి, కమీషనర్ గార్లకు అందజేశారు. ఈ సందర్భంగా నూతన నియామక ఫ్లోర్ లీడర్ ప్రభాకర్రెడ్డి మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీనీ బలోపేతం చేయడానికి, అదేవిధంగా బడంగ్ పేట్ కార్పొరేషన్ ప్రోటోకాల్ తో పాటించాలని చెప్పారు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ కార్యదర్శి,కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు ఎర్ర మహేశ్వరి జైహింద్ , బండారి మనోహర్, బాలు నాయక్, టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాల్ నింగని జంగయ్య, డీసీసీ ప్రధాన కార్యదర్శి బంగారు బాబు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంరక్షణ చట్టం తేవాలి

**ముఖ్యమంత్రికి పోస్టు కార్డుల ద్వారా వినతి**



రాయికల్,మార్చి 06(ప్రజాపాలన ప్రతినిధి): రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల పై జరుగుతున్న దాడులను నిరసిస్తూ న్యాయవాదుల నిరసనకు మద్దతు తెలుపుతూ రాయికల్ మండల పాత్రికేయులు పోస్టుకార్డుల ఉద్యమాన్ని శనివారం ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి జర్నలిస్ట్ న్యాయవాద సంరక్షణ చట్టాలు తీసుకొచ్చి న్యాయ సంరక్షణ కోసం పనిచేసే న్యాయవాదులకు ప్రత్యేక చట్టం రూపొందించాలని నిత్యం సమాజం కోసం పనిచేస్తూ ప్రజా హక్కుల సాధనలో అన్యాయాలు అక్రమాల వెలికితీతలో ముందుండే పాత్రికేయులపై దాడులు చేస్తూ అనేక కుట్రలు పన్నుతున్న మూకల నుండి జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని అందుకు జర్నలిస్టు రక్షణ చట్టం తేవలసిందిగా తక్షణమే అడ్వకేట్ అండ్ జర్నలిస్ట్ ప్రొటెక్షన్ యాక్ట్ లను అందరికీ ఆమోదయోగ్యంతో రూపొందించి చట్ట సభలలో చట్టాన్ని ఆమోదించి అమలులోకి తేవాలని జర్నలిస్టులు కోరారు. ఈ కార్యక్రమంలో చింతకుంట సాయికుమార్, సీనియర్ జర్నలిస్టు వాసరి రవి, వాసం లింబద్రి ఆలిండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎద్దం డి ముత్యం పూ రాజు రెడ్డి, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కడ కుంట్ల జగదీశ్వర్,మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నయ్యాదు రసూల్,గంట్యాల ప్రవీణ్,ఇమ్మడి విజయ్,మహమ్మద్ షాకిర్,రషీద్, వరాంరెల్లి దిలీప్,నరేష్,శంకర్,గంగుల శ్రీనివాస్ చెలివెల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగునికి బ్యాటరీ సైకిల్ అందజేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



బీరుపూర్, మార్చి 06 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండలం (మోతినగర్) బీరుపూర్ కు చెందిన నాగన్నగారి శివారెడ్డి దివ్యంగునికి కాళ్ళు చేతులు పని చేయకపోవడంతో బ్యాటరీ సైకిల్ కోసం ఇటీవల రైతు వేదికల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ కు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కు వినతిపత్రాన్ని అందజేయగ మంత్రి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ బ్యాటరీ సైకిల్ ని అందజేశారు.

## నిరుపేద కుటుంబానికి తెరాస పార్టీ అండగా ఉంటుంది:ఎమ్మెల్యే సంజయ్ కుమార్



జగిత్యాల, మార్చి 06 (ప్రజాపాలన ప్రతినిధి ): జగిత్యాల పట్టణంలోని 48వ వార్డ్ కి చెందిన టీఆర్ఎస్ కార్యకర్త బొమ్మిశెట్టి సాయిలు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా టీఆర్ఎస్ సభ్యత్వం ద్వారా ప్రమాదభీమా మంజూరైన 2 లక్షల విలువగల చెక్కును సాయిలు భార్య బొమ్మిశెట్టి బుచ్చమ్మ వారి పిల్లలకు ఇంటివద్దకు వెళ్లి ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు గట్టు సతీష్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ 47వ వార్డ్ కౌన్సిలర్ చాంద్ పాషా రాష్ట్ర వడ్డెర సంఘ అధ్యక్షుడు వల్లెపు మోగిలి యూత్ అధ్యక్షుడు కత్రోజ్ గిరి పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు ఆనంద్ రావు దుమాల రాజ్ కుమార్ నాయకులు భోగ ప్రవీణ్ కొండ శ్రీనివాస్ నాగేశ్వర్ రావు కృష్ణ మూర్తి సారయ్య తదితరులు ఉన్నారు.

## రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని కోరుతూ అఖిలపక్షం నిరసన



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, గుండాల, మార్చి 06, (ప్రజాపాలన ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని కోరుతూ ఢిల్లీలో వంద రోజులుగా దీక్ష చేస్తున్న రైతులకు మద్దతుగా అఖిలపక్షం ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఈసం శంకర్ మాట్లాడుతూ రైతులకు ఏమాత్రం మేలు చేయని రైతు వ్యతిరేక చట్టాలు, విధానాలను రద్దు చేయాలని వంద రోజులుగా దీక్ష చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని, చట్టాలను వెనక్కి తీసుకోకుండా రైతుల ప్రాణాలతో చెలగాటం ఆడటం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు సీపీఐ మండల కార్యదర్శి వాగబొయిన రమేష్, కాంగ్రెస్ మండల కార్యదర్శి ఈసం పాపారావు, టీడీపీ మండల నాయకులు ఇల్లందుల నర్సింహులు, బీఎస్పీ పినపాక నియోజకవర్గ నాయకులు బొమ్మెర రాంబాబు, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు ఈసం చంద్రన్న, బొర్ర వెంకన్న, కల్తి శ్రీను, అశోక్, జగన్, సన్న క్రిష్ణ, రవి తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



సారంగాపూర్, మార్చి 06 (ప్రజాపాలన ప్రతినిధి): సారంగాపూర్ మండల్ అర్పపల్లి గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ గూడ లింగారెడ్డి గారి తల్లి గూడ సుగుణమ్మ అనారోగ్యంతో మరణించగా లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన గడ్డం రవీందర్ రెడ్డి అకస్మాత్తుగా మరణించడంతో వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట పార్టీ మండల అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి సర్పంచ్ కొండ శ్రీలత ప్రభాకర్ వైస్ ఎంపీపీ సొల్లు సురేందర్ ప్యాక్స్ చైర్మన్ ఏలేటి నరసింహ రెడ్డి నాయకులు రవీందర్ రెడ్డి ఎండబెట్ల ప్రసాద్ చిట్ల రమణ రాకేష్ తదితరులు ఉన్నారు.

## కోటిలింగాల ఆలయ చైర్మన్‌గా పదరే నారాయణ రావు నియామకం

వెల్గటూర్ మార్చి 06 (ప్రజాపాలన ప్రతినిధి) : వెల్గటూర్ మండలంలోని కోటిలింగాల శ్రీ పార్వతి కోటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గా తిరిగి పదిరె నారాయణరావు నియామకం జరిగినట్లు ఆలయ ఈ.వో మారుతి రావు శనివారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు.ధర్మకర్త మండలి సభ్యులుగా కోటిలింగాల దాసరి లింగయ్య, వెల్గటూర్ కు చెందిన కనపర్తి సుధాకర్ రావు,బోనగిరి సత్తయ్య, తాళ్ల కొత్తపేట ఎలకటూరి తిరుపతి, పాత గూడూర్ నల్లగొండ కళావతి, రాంనూర్ బీడారి మొండయ్య వీరిని ప్రభుత్వం నియమించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. త్వరలో నియామకమైన కమిటీ ప్రమాణస్వీకారం చేస్తారు అని ఆయన తెలియజేశారు.



## కార్పోరేషన్ ఋణాల దరఖాస్తుల్లో మార్పు కు ఈ నెల 15 వరకు అవకాశం

**జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార అభివృద్ధి కార్యనిర్వాహక సంచాలకులు ఎ. హరినాథ్ రెడ్డి**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి,మార్చి 06, ప్రజాపాలన ప్రతినిధి:ఆర్థిక సం॥ నకు ఎస్సీ కార్పొరేషన్ ఋణాలకు దరఖాస్తు చేసుకున్న వారు అదనంగా చేర్చబడిన పథకాలను మార్చు చేసుకునేందుకు ఈ నెల 15 వరకు అవకాశం ఉందని జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం కార్య నిర్వాహక సంచాలకులు ఎ. హరినాథ్ రెడ్డి శనివారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. గతంలో (47) పథకాలకు అదనంగా (37) పథకాలను చేర్చినట్లు ఆయన పేర్కొన్నారు. లబ్ధిదారులు ఇతర పథకాలకు మార్చాలనుకొనే వారు %ట్ట్రిజు:౯/ంశీఎఎం.ఎస్త్ర్త.స్త్రశీజ.అఅ% వెబ్ సైట్ నందు మార్చుకోవడానికి అవకాశం కల్పించిన ట్లు తెలిపారు. బాండ్ మనుపాశ్చరింగ్ యూనిట%ఒ%, బాండ్ సెట్, మిని బాండ్ సెట్, సిమెంట్ బ్రిక్ మెకింగ్, డిటర్జ్ పౌడర్, సోప్ మనుపాశ్చర్, ఫిష్ పాండ్స్, నీమ్ ఆయిల్ కేక్, పేపర్ ప్లేట్స్, పేపర్ గ్లాస్లు, రిసైక్లింగ్ ప్లాస్టిక్ యూనిట్, టైలరింగ్ రెడిమెడ్ గార్మెట్స్, టర్మరిక్ పౌడర్ మిషన్ మనుపాశ్చరింగ్ యూనిట్ లను గ్రూప్ పథకములుగా వర్తింపచేయబడినవని తెలిపారు.

## కాచికల్ క్రాస్ రోడ్ వద్ద నిఘా నేత్రాలు



మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం ప్రజాపాలన ప్రతినిధి: నెల్లికుదురు మండలం కాచికల్ క్రాస్ రోడ్ వద్ద 4 %జజ% కెమెరాలు ప్రారంభం... తేదీ 06.03.3021 నాడు కాచికల్ క్రాస్ రోడ్ వద్ద దాతల సహకారం తో 4 %జజ% కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి %జజ% కెమెరాలు ఏర్పాటు చేయడం లో కాచికల్ క్రాస్ రోడ్ గలా 15 ఇండ్ల ప్రజలు సహరించినారు. ఇట్టి కార్యక్రమానికి %ాఆ% ఫణిధర్ మరియు %ూంఆ% వెంకన్న, హెడ్ కానిస్టేబుల్ రాజారామ్ పాల్గొన్నారు.

## శివ దీక్ష స్వాములకు సోమేశ్వర కొండ వద్ద అన్నదానం

**రైతు బంధు సమితి అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి**



మల్లాపూర్, మార్చి 6 (ప్రజాపాలన ప్రతినిధి) :మల్లాపూర్ మండల కేంద్రంలో ప్రసిద్ధి చెందిన కనక సోమేశ్వర కొండా వద్ద మండలలోని శివ దీక్ష స్వాములకు రైతు బంధు సమితి అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి శనివారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వాములకు తాంబూలము అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కదుర్క నర్సయ్య, ఆలయ కమిటీ అధ్యక్షులు రాజాగంగారాం, ముద్దం శరత్ గౌడ్, నాయకులు అల్లూరి ఆదిరెడ్డి, క్యాతం సురేష్, డబ్బ రమేష్, లింగస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల విద్యాధికారి బత్తుల భూమయ్య ను సన్మానించిన తె.రా.స ఎస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల సురేష్



వెల్గటూర్ మార్చి 06 (ప్రజాపాలన ప్రతినిధి) : వెల్గటూర్ మండల విద్యాధికారి బత్తుల భూమయ్యను వెల్గటూర్ తె.రా.స ఎస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల సురేష్ తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా అవార్డు గ్రహించిన బత్తుల భూమయ్య శనివారం రోజు మండల విద్యా వనరుల కేంద్రం లో శాలువతో కప్పి ప్రశంస పత్రం అందజేశారు. బత్తుల భూమయ్య ఐదు మండలాల ఎంఈఓ గా బాధ్యతలు నిర్వహిస్తూ వెల్గటూర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విధులు నిర్వర్తిస్తూ ఉత్తమ రాష్ట్ర ప్రధాన ఉపాధ్యాయ ఎంపికైన భూమయ్య ఇప్పటివరకు 55 సన్మానాలు సత్కారాలు అందుకున్నారు అందుకున్న భూమయ్య అని పలువురు వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎం.పి.పి కూనమల్ల లక్ష్మీ లింగయ్య, కో ఆప్షన్ సభ్యులు ఎం.డి రియాజ్, తె.రా.స మండల శాఖ అధ్యక్షులు చల్లూరి రామచంద్ర గౌడ్, సర్పంచులు అనుమల తిరుపతి, కొప్పుల విద్యాసాగర్, బోడకుంటి రవి, మెరుగు మురళి గౌడ్, పడదం బుచ్చమ్మ, ప్రముఖ వైద్యులు బి. రామస్వామి, ఎం.పి.టి.సి.లు సప్త జ్యోతి రాజు, నక్క పూజిత, జాడి సుజాత రాజేశం, శాఖ కొల్ల రాజేశ్వరి, వెల్గటూర్ తె.రా.స గ్రామ శాఖ అధ్యక్షులు జగదీష్, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి బందెల నరసయ్య, మేరుగు అశోక్ గౌడ్, దేవనపల్లి శివరాం, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు



జన్నారం మార్చ్ 6 ప్రజా పాలన ప్రతినిధి :మండలంలోని తపాల పూర్ గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో శనివారం ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆ బ్యాంకు మేనేజర్ వేణుగోపాల చారి వినియోగదారుల సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ వినియోగదారుల సేవ కేంద్రం ద్వారా బ్యాంకు సేవలు నగదు లావాదేవీలకు ఉపయోగించుకోవాలని సూచించారు. బ్యాంకు సేవలు రుణ సదుపాయాలు రుణాలు సక్రమంగా చెల్లించి బ్యాంకు అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది ఆ గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ నైనాల తిరుపతి రాజన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీపతి బుచ్చన్న గ్రామస్తులు పాల్గొన్నారు.



## సురభి వాణీదేవిని గెలిపించాలి

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొండల్ రెడ్డి**

వికారాబాద్ జిల్లా మార్చ్ 04 ( ప్రజాపాలన ప్రతినిధి ) : సురభి వాణీదేవిని గెలిపించాలనిజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొండల్ రెడ్డి అన్నారు. శనివారం మర్పల్లి మండలంలోని సిరిపురం గ్రామంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా వివిధ గ్రామాల పట్టబద్రులను కలిసి సురభి వాణీదేవికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్బంగా కొండల్ రెడ్డి మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేనివిదంగా తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి లో ముందుందన్నారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నారన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఇన్చార్జిలను నియమించి ఎమ్మెల్సీ ఎన్నికల్లో మర్పల్లి మండలం నుండి అత్యధిక మెజారిటీ అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టి ఆర్ ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు సురేష్ కుమార్, మండల నాయకులూ బట్టు రమేష్, రమేష్, సన్నీ ఆయా గ్రామాల పట్టా బద్రులు పాల్గొన్నారు.

### సురభి వాణీదేవికి భారీ మెజారిటీ ఇవ్వాలి:తోకల కృష్ణారెడ్డి



వికారాబాద్ జిల్లా మార్చ్ 04 ( ప్రజాపాలన ప్రతినిధి ) : సురభి వాణీదేవికి భారీ మెజారిటీ వచ్చే విధంగా కృషి చేయాలని 21వ వార్డు కౌన్సిలర్ తోకల కృష్ణారెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 21వ వార్డులో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార పర్వం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా వార్డులోని పట్టబద్రులను కలిసి సురభి వాణీదేవికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి లో ముందుందన్నారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నారన్నారు. నీతి నిజాయితీ గల ఉన్నత విద్యావంతుల కుటుంబం నుండి వచ్చారని గుర్తు చేశారు. పట్టభద్రుల సమస్యలను పరిష్కరించడంలో టిఆర్ఎస్ సభ్యత్వం ఎల్లప్పుడు ముందుంటుందని వివరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ రాములు నాయక్ ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించిన మధిర మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మల్లాది వాసు



మధిర మార్చి 06 ప్రజాపాలన ప్రతినిధి : ఉమ్మడి ఖమ్మం వరంగల్ నల్గొండ జిల్లాల శాసనమండలి అభ్యర్థిగా పోటీ చేయుచున్న లిశ్రీ రాములు నాయక్లి గారి లిప్రచార కరపత్రాన్నిలి మధిర పట్టణంలో లిమధిర మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మల్లాది వాసు ఆవిష్కరించారు. అనంతరం మల్లాది వాసు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం దోపిడీకి, కమీషన్లకు కక్కుర్తి పడుతుందని బంగారు తెలంగాణలో నిరుద్యోగం పెరిగిపోతోందని నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులు ఒక్కసారి ఆలోచించి రామ్ నాయకుని గెలిపించ వలసిందిగా కోరారుఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మేడం శ్రీనివాస్ యాదవ్ డివిజన్ అధ్యక్షులు మ్మా బండారు నరసింహారావు ఎన్టిపిసి పట్టణ అధ్యక్షులు షేక్ బాజీ యువజన కాంగ్రెస్ నాయకులు దేవరకొండ గాంధీ కోట నాగరాజు రమణ నాయక్ రహీం బీసీ సెల్ అధ్యక్షులు దండాలయ్య ఆదిమూలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


# ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| పి. లక్ష్మీనారాయణ గౌడ్ | కొల్చారం | 9912532909 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| టి. సురేష్‌చారి | ఆసిఫాబాద్ | 9000983108 |
| అన్వర్ బాషా | కుత్బుల్లాపూర్ | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |


# పట్టభద్రులారా.. కేసీఆర్ అభివృద్ధిని చూసి పల్లాకి ఓటెయ్యండి





మధిర మార్చి 06 ప్రజా పాలన ప్రతినిధి : ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సీతారామ ప్రాజెక్ట తో నన్యశ్యామలంలి మొదటి ప్రాధాన్యత ఓటుతో పల్లా రాజేశ్వర్ రెడ్డి రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించండి.మధిర పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం లో ఎంపీ నామా నాగేశ్వరరావులిఎంతో కష్టపడి కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం లో ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధివైపు పరుగులు పెడుతుందని కెసిఆర్ చేసిన అభివృద్ధిని చూసి ఖమ్మం, వరంగల్ ,నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్లమెంటరీ పక్ష నేత ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు పట్టభద్రులను కోరారు. శనివారం స్థానిక వర్తక సంఘం కళ్యాణ మండపం లో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీ నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వాల పాలనలో తెలంగాణ రాష్ట్రంలో లో విద్యుత్ కోసం ధర్నాలు ,నీళ్ల కోసం ధర్నాలు చేశారని నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా రైతన్నలకు 24 గంటల ఉచిత కరెంటు అందిస్తున్నార న్నారు. 600 మీటర్ల ఎత్తు కు సాగునీరు ప్రాజెక్టుల ద్వారా తీసుకొచ్చి చి రైతులకు అందిస్తున్న ఘనత కెసిఆర్ దే అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏడు సంవత్సరాల కాలంలో అభివృద్ధి సంక్షేమం వైపు అడుగులు వేస్తుందని నామా పేర్కొన్నారు. నీళు ,నిధులు ఉద్యోగాల నియామకాలు సాధించాలంటే కెసిఆర్ సూచించిన ఎమ్మెల్సీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాల ని కోరారు. ఇప్పటికే కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 14 లక్షల ఉ ద్యోగాలను కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అబి వృద్ధి కోసం పార్లమెంట్లో సందర్భం వచ్చినప్పుడల్లా కొట్లాడుతున్న ని కానీ ఇక్కడ గెలిచిన కొంతమంది ఎంపీలు తెలంగాణ అభివృద్ధి కోసం ఏనాడు మాట్లాడలేదని ఆరోపించారు. పల్లెల అభివృద్ధి చెందితేనే పట్టణాలు అభివృద్ధి చెందుతాయనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్నారని ఆయన అన్నారు. కొంతమంది కొన్ని పార్టీలు చెప్పే గారి మాటలు పట్టభద్రుడు నమ్మొద్దని పల్లా రాజేశ్వర్ రెడ్డి విజయంతో విద్యా రంగం మరింత బలోపేతం అవుతుందని వారు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు డి సి సి బి వైస్ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు టిఆర్ఎస్ ఉద్యమ నాయకులు బొమ్మెర రామ్మూర్తి మధిర మున్సిపల్ చైర్మన్ మొండితోక లతా వైస్ చైర్మన్ విద్యా లత ఎంపీపీ లలిత టిఆర్ఎన్ మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారి నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు ఐలూరు వెంకటేశ్వర్ రెడ్డి, పట్టణ కమిటీ బాధ్యులు కనుమూరు వెంకటేశ్వరరావు పట్టణ కార్యదర్శి అరిగా శ్రీనివాసరావు మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు నంబూరు జనార్దన్ రావు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## 10 నుండి 14 వరకు మదిరలో మహాశివరాత్రి ఉత్సవాలు





మధిర మార్చి 06 ప్రజా పాలన ప్రతినిధి : మధిర పట్నం లో వేంచేసి ఉన్న శ్రీ మృత్యుంజయ స్వామి దేవాలయం నందు ఈ నెల పదో తేదీ నుండి 14వ తేదీ వరకు మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునేందుకు ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని శివాలయం చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావు, ఈవో సత్యనారాయ ణ తెలిపారు. ఈరోజు శివాలయం లో జరిగిన విలేఖరుల సమావేశం లో వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం ఉత్సవాలను కోవిడ్ నిబంధనల ప్రకారం నిర్వహించడం జరుగుతుందని భక్తులు ప్రతి ఒక్కరు మాస్కు ధరించి దేవుని దర్శనం చేసుకోవాలని సూచించారు %ఝ్మంఎ% లేని వారికి ప్రవేశం లేదని పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. భక్తుల కొరకు 11 వ తారీకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత ప్రసాదం మంచినీటి సౌకర్యం మజ్జిగ ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు సహకారంతో ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తావ ని శివాలయం చైర్మన్ తెలిపారు.ఉ ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర స్థాయి ఎడ్ల పోటీలు.

మహాశివరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని రెండు రాష్ట్రాల స్థాయి ఎడ్ల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ వంకాయ లపాటి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బత్తుల శ్రీనివాసరావు, పరస శ్రీనివాసరావు, పబ్బతి రమేష్, సంపదల కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ రాములు నాయక్ గారి గెలుపు కోసం ప్రచారం



మధిర మార్చి 06 ప్రజా పాలన ప్రతినిధి : ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ జిల్లాల పట్టభద్రుల స్థానం నుండి పోటీ చేయుచున్న శాసనమండలి అభ్యర్థి లిశ్రీ రాములు నాయక్ గారులి గెలుపుకోసం మధిర పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలు ఎంపీడీవో ఆఫీస్ ఎమ్మార్వో ఆఫీస్ సబ్ ట్రెజరీ ఆఫీస్ మధిర సివిల్ కోర్ట్ రూరల్ పోలీస్ స్టేషన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆఫీస్ మరియు బ్యాంకులలో టి వి ఎం స్కూల్ సి పి ఎస్ స్కూల్ గర్ల్స్ హై స్కూల్ మరియు మెయిన్ రోడ్ లో ప్రజలను చైతన్యపరిచే విధంగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు ప్రజల నుండి ప్రభుత్వ ఉద్యోగం నుండి అనూహ్యమైన స్పందన

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు టాస్క్ ఫోర్స్ నెంబర్ మేళం శ్రీనివాస్ యాదవ్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మరియాల రమణ గుప్తా యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు నవీన్ రెడ్డి జనరల్ సెక్రటరీ దేవరకొండ రాజీవ్ గాంధీ సర్పంచులు పులిబిడ్డ చిట్టిబాబు అద్దంకి రవి మధిర డివిజన్ అధ్యక్షులు షేక్ బాజీ బండారు నరసింహారావు లాలయ్య కోట నాగరాజు రాజేందర్ గద్దల విజయ్ తలుపుల వెంకటేశ్వర్లు బానోత్ వెంకట రమణ నాయక్ రహీం చక్రి ఆదిమూలం శ్రీనివాస్ బ బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు బిట్రా ఉద్దండు ఐ ఎన్ టి యూసి పట్టణ అధ్యక్షులు బాజీ కోట డేవిడ్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా జాటోత్ హుస్సేన్ నాయక్ జన్మదిన వేడుకలు



మహబూబాబాద్ జిల్లా మార్చి 06, ప్రజాపాలన ప్రతినిధి : మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల కేంద్రం లోని స్థానిక బీజేపీ పార్టీ కార్యాలయం లో ఆ పార్టీ మండల అధ్యక్షులు కారుపోతుల చంద్రమౌళి గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జాటోత్ హుస్సేన్ నాయక్ ముప్పై తొమ్మిదోవ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుస్సేన్ నాయక్ ప్రజల కోసం సేవ చేయడానికి తన వ్యక్తి గత పనులను పక్కనపెట్టి రాజకీయంలోకి వచ్చిన నిస్వార్ధ ప్రజాసేవకుడని కొనియాడారు అటువంటి నాయకులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని తరసింగ్ బావి వద్ద గల ఆంజనేయస్వామి గుడిలో హుస్సేన్ నాయక్ పేరుతో అర్చన చేయుంచా మని తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల కార్యదర్శి ఎడ్ల మహేష్, వాసు మహేష్ యాకన్న బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## బీఈడీ విద్యార్థులను ఓటు అభ్యర్థిస్తున్న కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ యాదవ్

మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ వి విరు మాట్లాడుతూ ఇచ్చింది తెచ్చింది కాంగ్రెస్ పార్టీసోనియాగాంధీ నాయకత్వంలో. ఇప్పుడు బంగారు తెలంగాణ అని టిఆర్ఎస్ పార్టీ గొప్పలు చెప్పుకుంటున్న గాని బంగారు తెలంగాణలో నిరుద్యోగ వ్యవస్థ బాగా వెనుకబడిందని నీరు ఉద్యోగాల్లో తెలంగాణలో అన్ని వెనకబాటుతనం అయినదని వారన్నారు టిఆర్ఎస్ ప్రభుత్వం కమిషన్ కొరకు గాని గత ఆరు సంవత్సరాల నుండి టిఆర్ఎస్ ప్రభుత్వంకు ప్రజలకు మేలు చేయలేదని వారన్నారుమధిర నందు లికాంగ్రెస్ అభ్యర్థి శ్రీ రాములు నాయక్ గారిలి ప్రచారంలో భాగంగా బిఈడి విద్యార్థులను ఓటు అభ్యర్థి ఇస్తున్న జిల్లా కాంగ్రెస్ నాయకులు మేళం శ్రీనివాస్ యాదవ్ మరియు మండల అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మరియు మధిర పట్టణ అధ్యక్షుడు రమణ గుప్తా మధు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్ రెడ్డి మరియు మధిర పట్టణ డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారుమధిరలో ముమ్మర ప్రచారం టీ వీ ఎం స్కూల్ నందు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ రాములు నాయక్ గారి కి ఓటు అడుగుతున్న శ్రీనివాస్ యాదవ్ మేళ సూరం శెట్టి ప్రచారం మధిర టి వి ఎం స్కూల్ నందు ఉపాధ్యాయులను ఓటు అడుగుతున్న జిల్లా కాంగ్రెస్ నాయకులు మేడం శ్రీనివాస్ యాదవ్ మండల అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ పట్టణ అధ్యక్షుడు మిర్యాల రమణ గుప్తా మధిర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్ రెడ్డి మరియు మధిర పట్టణ డివిజన్ అధ్యక్షులు అనుబంధ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

### చెరుకూరి నాగార్జున కుటుంబాన్ని పరామర్శించిన నామ



మధిర మార్చి 06 ప్రజా పాలన ప్రతినిధి:ఇటీవలే చెరుకూరి నాగార్జున గారి మాతృ మూర్తి గారు అనారోగ్యంతో తో మరణించిన విషయం తెలిసి ఖమ్మం జిల్లా ఎంపీ నామ నాగేశ్వరరావు గారు వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్, డీసీసీబీ వైస్ చైర్మన్, దొండపాటి ,రైతు సమన్వయ సభ్యులు %అజ% గారు, బొమ్మెర రామూర్తి,మాదాల రామారావు,రంగిశెట్టి కోటేశ్వరరావు, మొండితోక సుధాకర్ రావు, కరివేద సుధాకర్,మార్కెట్ యార్డ్ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు,మండల నాయకులు రావురి శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## బాల అదాలత్ లో అర్జీలు అహ్వానం

**సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి భవేశ్ మిశ్రా**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి,మార్చి 06, ప్రజాపాలన :తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల కమీషనర్ పిల్లల నమన్యల పై ఈ నెల 10 బుధవారం రోజున ఉట్నూర్ కె.బి కాంప్లెక్స్ లో ఉదయం 10 గం౹౹ఎలకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గిరిజన ప్రాంతంలోని పిల్లల నుండి బాల అదాలత్లో అర్జీలు స్వీకరిస్తున్నట్లు సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ, ఉట్నూరు ప్రాజెక్టు అధికారి భవేశ్ మిశ్రా శనివారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు.

# మహిళల జీవితాలను ఛిద్రం చేసే వ్యవసాయ రంగ కార్పొరేటీకరణ కు వ్యతిరేకంగా పోరాడుదాం

### ప్రగతిశీల మహిళా సంఘం పీవోడబ్ల్యు ప్రధాన కార్యదర్శి చంద్ర అరుణ పిలుపు




భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 06, ప్రజాపాలన ప్రతినిధి:మార్చి 8న అంతర్జాతీయ మహిళా పోరాట దినం సందర్భంగా కొత్తగూడెం స్థానిక కార్యాలయంలో సదస్సు నిర్వహించడం జరిగింది ఈ సదస్సుకు మహిళా సంఘం నాయకురాలు సంధ్య అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సులో పీవోడబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్ర అరుణ పాల్గొని మాట్లాడుతూ సామాజిక ఆర్థిక రాజకీయ సాంస్కృతిక సమానత్వం అని కోరుకునే ప్రతి మహిళ స్మరించుకోవాల్సిన రోజు మార్చి 8 మహిళల హక్కులన్నీ. మానవ హక్కు లే లే అంటూ నిలదీస్తూ 1908 మార్చి 8న న్యూయార్క్ నగరంలో వేలాది మంది మహిళలు ఓటు హక్కు కోసం పనిగంటల తగ్గింపు కోసం మెరుగైన వేతనాల కోసం కదం తొక్కారు కాల్పులు జరిగిన ఒక్క అడుగు కూడా వెనక్కు వేయకుండా రాజీలేని అలుపెరుగని పోరాటం చేశారు పోరాటాల ద్వారా మాత్రమే అని చాటి చెప్పారు ఆ స్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా మహిళలు తమపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాడాలని కమ్యూనిస్టు నాయకురాలు పిలుపునిచ్చారు 1910 నుండి ఈ నూట పది సంవత్సరాలుగా ప్రపంచ వ్యాప్తంగా మహిళలు మార్చి 8 అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దీక్ష జరుపుకుంటున్నారు ఇందులో భాగంగానే ప్రగతిశీల మహిళా సంఘం.పి ఓ డబ్ల్యూ ఈ సంవత్సరం మార్చి 8ని మహిళల జీవితాన్ని చంద్రం చంద్రం చేసే వ్యవసాయరంగ కార్పొరేటీకరణ కు వ్యతిరేకంగా పోరాడతామని పిలుపునిచ్చారు.మన దేశంలో అత్యధిక భాగం మహిళలు వ్యవసాయ రంగంలోనే ఉపాధి పొందుతున్నారు వ్యవసాయ పనులు నాట్లు కలుపు మహిళలే ఎక్కువ మంది పనిచేస్తున్నారు భూమి మీద యాజమాన్య హక్కు అన్న 12 శాతం మంది మాత్రమే మిగతా 60 శాతం వ్యవసాయ కూలీలుగా పరిగణిస్తున్నారు దేశ సార్వభౌమాధికారాన్ని జాతీయ భద్రతా చట్టాన్ని ప్రజా పంపిణీ వ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేసి ఈ వ్యవసాయ చట్టాలను రైతుల చేతిలో ఉన్న భూమిని కార్పొరేట్లకు అప్పగిస్తానాం ని మండిపడ్డారు.మరోవైపు కేసీఆర్ ప్రభుత్వం గిరిజనులను పేదలను.,హరితహారం ,పేరుతో పోడు సాగు దారులను భూముల నుండి గెంటి వేస్తుంనారని అన్నారు.పీడిత జనమహిళా పక్షపాతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి ఫలితంగా మహిళలకు రాజ్యాంగబద్ధంగా కల్పించబడ్డసామాజిక .ఆర్థిక రాజకీయ సాంస్కృతిక హక్కుల్ని. పితృస్వామిక పాలకులు తిరగ రాస్తున్నారని అన్నారు. రాజ్యమే పనిగట్టుకుని అగ్రకుల భూస్వామ్య వర్గాలు నేరస్తుడిని కాపాడేందుకు నడుం కట్టుకుంది అన్నారు . ఈ దుర్మార్గాన్ని ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి జైల్లో నిర్బంధ ఇస్తుందని అన్నారు. కరొణ కాలాన్ని తమకు అనుకూలంగా మార్చుకుని ప్రజల కదలిక పై ఆంక్షలు విధిస్తూ నిరంకుశ నిర్ణయాన్ని అమలు చేయటానికి పూనుకున్నారని అన్నారు కార్పొరేట్ల కబంధహస్తాల్లో భారతదేశాన్ని బందిచేశారని. ప్రభుత్వాన్ని విమర్శించే నిరసన తెలియ చేసిన ఉపా.చట్టం కింద కేసులు పెడుతున్నారని అన్నారు ప్రజాస్వామిక వ్యవస్థలు అన్నింటిని మింగేస్తున్న ఫాసిజం మహిళా హక్కులను కూడా కబళించి వేస్తుందని అన్నారు ఇటువంటి పరిస్థితుల్లో రైతు వ్యతిరేక కార్పొరేట్ అనుకూల నూతన వ్యవసాయ చట్టాలను రద్దు ఎజెండాతో దాటేస్తూ కత్తుల వంతెనపై కవాతు చేస్తూ గడ్డకట్టే చలిలో సైతం లెక్కచేయకుండా ఫిరంగులు నుండి దాటుతూ లారీలు తూటాలు ఎదురుచూస్తూ అడుగడుగునా విధిస్తున్న ఆంక్షలు ఎదిరించి ప్రాణలతో నాలుగు నెలలుగా ఢిల్లీ సరిహద్దుల్లో జెండాలు ఎగరేసి ఉద్యమాలకు ప్రపంచానికి వారు అందిస్తున్న స్ఫూర్తితో పాలనకు వ్యతిరేకంగా మహిళాలోకం పిడికిలి బిగించి పోరుకు సిద్ధం కావాలని చంద్ర అరుణ పిలుపునిచ్చారు.ఈ యొక్క సదస్సులో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి పెద్ద బోయిన సతీష్ ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం సంజీవ్.జిల్లా నాయకులు చంద్రశేఖర్ మహిళా సంఘం నాయకురాలు నాగలక్ష్మి సంధ్య చంద్రకళ .మరియ.లక్ష్మి .పద్మ. రాధ. లక్ష్మి. శాంతా. మంగ. కుమారి తదితరులు పాల్గొన్నారు

## మీర్ పేట్ కార్పొరేషన్ లో బిజెపి ఉపాధ్యక్షులుగా ఏ.అమర్నాథ్ రెడ్డి



బాలాపూర్,మార్చి 06, ప్రజాపాలన ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా యువ మోర్చా (బి జే వై ఎం ) అధ్యక్షుల తెల్లమల్ల యాది ష్ ఆధ్వర్యంలో మీర్ పేట్ కార్పొరేషన్ ఏ. అమర్నాథ్ రెడ్డి కి కార్పొరేషన్ ఉపాధ్యక్షులుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. బిజెపి యువతలో బలోపేతానికి కృషి చేయాలని చెప్పారు. అమర్నాథ్ రెడ్డి మనస్ఫూర్తిగా ఆచరించనంత వరకూ కృషి చేస్తానని అన్నారు.

## బీరుపూర్ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి జాతర ఆదాయం 19 లక్షల 17 వేలు



బీరుపూర్, మార్చి 06 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి జాతర ఆదాయం హుండీ 10,49,052 టికెట్లు 3,34,749 టెండర్ 5,34,000 మొత్తం 19,17,807 రూపాయలు. మిశ్రమ బంగారం 03-500 మీ.గ్రా. మిశ్రమవెండి 01.903 మీ.గ్రా. ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారి శ్రీనివాస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ నెరెళ్ల సుమన్ గౌడ్ ముప్పాల రాంచందర్ రావు కోలుముల రమణ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## వామపక్షాల అభ్యర్థిని గెల్పించండి



నల్గొండ, ప్రజాపాలన ప్రతినిధి : నల్గొండ వరంగల్ ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గం నుంచి వామపక్షాల అభ్యర్థిగా పోటీ చేస్తున్న జయ సారథి రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్ సిపిఎం మండల కార్యదర్శి మద్దెల రాజయ్య కోరారు.ఈరోజు వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో జయసారది రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వామపక్షాలు బలపరుస్తున్న అభ్యర్థి గెలుపు ద్వారానే పట్టభద్రుల,నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. అందుకే నిరంతరం ప్రజా పోరాటాలు నిర్వహించే వామపక్షాలు బలపరుస్తున్న జయసారదిరెడ్డి గెలుపు ద్వారా ఇది సాధ్యమవుతుందని నిరంతరం ప్రజా సమస్యలపై ప్రభుత్వాలను ప్రశ్నిస్తాడని అన్నారు అందుకే నిరంతరం నిజాయితీగా పోరాడే జయసారదిరెడ్డి ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సిర్పంగి స్వామి,సీపీఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య,సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మామిడి వెంకట్ రెడ్డి,సిపిఎం మండల కమిటీ సభ్యులు మొగిలిపాక గోపాల్,కల్కురి రామచందర్,గుండెపూరి నర్సింహా,గుండాల సాయి కుమార్,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## సేవ కార్యక్రమాలు మరింత విస్తృతం చేస్తాం:కొండ విజయ్



శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి: లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హోప్ ఆధ్వర్యంలో సేవ కార్యక్రమలను మరింత విస్తృతం చేయనునన్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కొండ విజయ్ తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హోప్ ఆధ్వర్యంలో నల్లగండ్ల డిఫెన్స్ కాలనీ లో లయన్ సభ్యుడు నాగరాజు కుమారుడు సాహిత్ జన్మదినం పురస్కరించుకొని పలువురు మహిళలకు చీరలను పంపిణీ చేసారు. తమ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరి జన్మదినంకు సేవ కార్యక్రమలు చేపట్టనున్నట్లు కొండ విజయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి మారం వెంకట్, కోశాధికారి ఘలి కృష్ణ, రెడ్డి ప్రవీణ్ రెడ్డి, భీమ్ రావు, రాజీ రెడ్డి, మల్లేష్ యాదవ్ బర్క, రషీద్, బుచ్చి తదితరులు పాల్గొన్నారు.

## వెజ్,నాన్వెజ్ మార్కెట్ స్థలంను పరిశీలించిన కలెక్టర్ శ్వేతా మహంతి





మేడిపల్లి, మార్చి6 (ప్రజాపాలన ప్రతినిధి) : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని మేడిపల్లి రెవెన్యూ సర్వే నెం 103 లో వెజ్,నాన్వెజ్ మార్కెట్ కొరకు కేటాయించిన స్థలాన్ని మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ శ్వేతా మహంతి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థలాంకు సంబంధించిన మ్యాపును పరిశీలించారు. మార్కెట్ ఏర్పాటు చేసే ప్రాంతం ప్రజలందరికీ అందుబాటులో ఉండటంతో పాటు ఆమోదయోగ్యంగా ఉండాలని కలెక్టర్ సూచించినారు. ఈ కార్యక్రమంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎం. శ్రీనివాస్, తహసీల్దార్ ఎస్తేరు అనిత, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, డిఈ శ్రీనివాస్, కార్పొరేటర్లు పాశం శశిరేఖ, భీంరెడ్డి నవీన్ రెడ్డి, సుభాష్ నాయక్, నాయకులు పప్పుల అంజి రెడ్డి, పాశం బుచ్చి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీఆర్ఎస్ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్ జన్మదిన వేడుకలు




వేండిపల్లి, వరార్చి 6 (ప్రజాపాలన ప్రతినిధి) : హబ్సిగూడలోని ఉప్పల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో టీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్ జన్మదిన వేడుకలు ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేతీ సుభాష్ రెడ్డి రవి కుమార్ ను శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేసి ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హీరో సందీప్, టీఆర్ఎస్ నాయకులు గరిక సుధాకర్, వనం పల్లి గోపాల్ రెడ్డి ,సంపత్ ,వినీష్ రెడ్డి,సూరం శంకర్ ,డిజె సాయి ,సంతూ, జెసిబి రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నేతలు వీధి వీధి ప్రచారం



బాలాపూర్, వార్చి6 (ప్రజాపాలన ప్రతినిధి) :బాలాపూర్ మండలం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోనీ ఉన్న వివిధ కాలనీల బాలాపూర్ నివాస్ అయినటువంటి రాష్ట్ర నాయకుడు కోలన్ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎన్నికల్లో ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోలన్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ..... కెసిఆర్ ప్రతి విషయంలో విఫలమయ్యారు, కాంగ్రెస్ పార్టీ అసలే లేదు.. మొన్న దుబ్బాక... నిన్న జిహెచ్ఎంసి... నేడు ఎమ్మెల్సీ బిజెపి పక్క వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పట్టభద్రులు మేధావులు ఆలోచించి నిర్ణయ ఓట్టు రామచంద్ర రావు కు మరోసారి పట్టా కట్టడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా నాగార్జున బాబు, ప్రభాకర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లిలో టియుడబ్ల్యూజే రాష్ట్ర ప్రతినిధుల మహా సభ సన్నాహక సమావేశం

### యూనియన్ రంగారెడ్డి జిల్లా డైరీ ఆవిష్కరణ



శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి: నగరంలోని జలవిహార్ లో ఆదివారం నిర్వహించనున్న టియుడబ్ల్యూజే రాష్ట్ర ప్రతినిధుల మహాసభ సన్నాహక సమావేశాన్ని శనివారం శేరిలింగంపల్లిలో నిర్వహించారు. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో చందానగర్ లోని పిజెఆర్ స్టేడియంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా యూనిట్ నూతన డైరీని ఆవిష్కరించారు. అనంతరం శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి హాజరైన రాష్ట్ర నాయకులు ఫైళ్ల విట్ఠల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డిలు మాట్లాడుతూ నగరంలోని జలవిహార్ లో ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహించే %ఖఔజీ% రాష్ట్ర ప్రతినిధుల మహాసభను విజయవంతం చేయాలని, శేరిలింగంపల్లి నుంచి భారీ ఎత్తున జర్నలిస్టులు ఈ మహాసభకు తరలి రావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ ,%బఝఖ% రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మహాసభకు రాష్ట్ర ఐటీ శాఖామంత్రి కెటిఆర్ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, %బఝఖ%, టెంజు రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించడంతో పాటు తాజాగా జర్నలిస్ట్ సంక్షేమ నిధికి రాష్ట్ర ప్రభుత్వం 17.5 కోట్లు విడుదల, పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్టు తెలిపారు. మహాసభకు శేరిలింగంపల్లి జర్నలిస్టులు భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు రవీందర్ రెడ్డి, పుట్ట వినయ్ కుమార్ గౌడ్, మారుతి కుమార్ టెంజు అధ్యక్షుడు పి. సాగర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కిషోర్ కుమార్ లతో పాటు ప్రెస్ క్లబ్, టెంజు కార్యవర్గ సభ్యులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు నేనున్నాను మాజీ ఎంపీ పొంగులేటి శీనన్న భరోసా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట ప్రజా పాలన :దమ్మపేట మండలంలో వివిధ కారణాలతో మృతిచెందిన వివిధ కుటుంబాలకు నేనున్నానంటూ ఖమ్మం మాజీ ఎంపీ టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భరోసా కల్పించారు. మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. నాగులపల్లి లోని షేక్ సుభాని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. మాధవాచారి కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. తల్లి మరణంతో బాధపడుతున్న మల్కారం గ్రామానికి చెందిన అంకిత ఉమామహేశ్వరరావును పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దమ్మపేట మండల కేంద్రంలో పలు కారణాలతో మృతిచెందిన కుటుంబాలను పరామర్శించి మనో ధైర్యాన్ని నింపారు. ముష్టిబండ గ్రామానికి చెందిన ప్రశాంత్ కుమారుడి అన్నప్రాసన ఈ కార్యక్రమంలో పాల్గొని దీవించారు. రంగు వారి గూడెం గ్రామానికి చెందిన సురేష్ కుమారుడి పంచ కట్టు కార్యక్రమంలో పాల్గొని బాలుడిని ఆశీర్వదించారు. పొంగులేటి వెంట డి సి సి బి మాజీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, గాదె ఆదినారాయణ, దారా యుగంధర్, జడ్పిటిసి పైడి వెంకటేశ్వర్లు, కోటగిరి సత్యంబాబు, సుధాకర్ బాబు, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొడ్డఆకుల రాజేశ్వరరావు, కార్యదర్శి దొడ్డ రమేష్, గార్లపాటి సత్యనారాయణ, రావు గంగాధర్ రావు, ఎర్రగడ్డబాబు, సత్యనారాయణ మూర్తి, గోపిశాస్త్రి, రాధాకృష్ణ, కోటేశ్వరరావు, మల్లికార్జునరావు, రావు పండు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

